కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : శనివారం 3 ఆగస్టు, 2024
సంపుటి: 14, సంచిక: 120, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## వల్లభనేని వంశీ కోసం గాలింపు

### అరెస్ట్ చేయలేదని స్పష్టం చేసిన పోలీసులు



**అమరావతి ఆగస్ట్ 2(నిఘా న్యూస్)** గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నేత వల్లభనేని వంశీ అరెస్టయ్యారంటూ వచ్చిన వార్తలపై పోలీసులు స్పష్టత ఇచ్చారు. వంశీని అరెస్ట్ చేయలేదని, అతడి ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్న పోలీసులు తెలిపారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై -వివరాలు2లో

## తెలుగు వర్సిటీకి సురవరం పేరు

అందరు ఆమోదిస్తే అభ్యంతరం లేదు శాసనసభలో సీఎం రేవంత్ ప్రకటన



2

## జాబ్ క్యాలెండర్ విడుదల

ప్రభుత్వ నోటిఫికేషన్లు పరీక్షలు తేదీల వివరాలు ప్రకటన
అసెంబ్లీలో ప్రకటించిన డిప్యూటి సీఎం భట్టి



**హైదరాబాద్ ఆగస్ట్ 2(నిఘా న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. ఏయే ఉద్యోగాలు ఎప్పుడు భర్తీ చేయాలనే విషయాలను క్యాలెండర్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసే నెల, పరీక్షలు ఎప్పుడు నిర్వహించాలనే వివరాలతో పాటు నియామకాలు నిర్వహించే ఏజెన్సీ, ఉద్యోగానికి కావాల్సిన అర్హతల గురించి -వివరాలు2లో

## జాబ్ క్యాలెండర్ బోగస్

ఎమ్మెల్యేలను బూతులు తిట్టిస్తున్న రేవంత్
జాబ్ క్యాలెండర్ పేరుతో మరోమారు మోసం
గన్‌పార్క్ వద్ద నిరసనలో కేటీఆర్



**హైదరాబాద్ ఆగస్ట్ 2(నిఘా న్యూస్)** మార్పు మార్పు అంటూ తెలంగాణ ప్రజలను ఎక్కువ రోజులు ఏమార్చలేరని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తప్పకుండా ప్రజలు తిరగబడే రోజు వస్తుందని హెచ్చరించారు. జాబ్ క్యాలెండర్‌లో ఉద్యోగాల సంఖ్య ప్రకటించకుండా నిరుద్యోగులను మోసం చేశారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద -వివరాలు2లో

## కళ్ళముందే కబ్జాలవుతున్న...

# చెరువులు నాళాలు

### త్వరలోనే మూసీ కబ్జాల తొలగింపు

- ఎస్‌వోటీ, గ్రేహౌండ్స్ తరహాలోనే హైడ్రా ఏర్పాటు
- హైడ్రా పరిధి 2వేల కిలో మీటర్లకు విస్తరింపు
- హైడ్రాను 12 జోన్లుగా విభజించి, జోన్‌కు ఓ ఆఫీసర్‌ను పెడతాము
- నాలాలు, భూముల కబ్జాలపై ఉక్కుపాదం
- గంజాయి పేరు చెబితేనే తడవాలి
- మూసీ రివర్ ఫ్రంట్‌తో నగరానికి వన్నె
- హైడ్రా ద్వారా సమగ్ర ప్రణాళిక అమలు
- శాసనసభలో స్వల్పకాలిక చర్చలో సీఎం రేవంత్

మూసీపై 10,800 అక్రమ ఇళ్లు ఉన్నాయి



**హైదరాబాద్ ఆగస్ట్ 2(నిఘా న్యూస్)** హైదరాబాద్‌లో భూములు, నాలాల అక్రమాల నివారణకే హైడ్రా తెస్తున్నామని, దీని పరిధి 2వేల కిలోమీటర్లకు విస్తరించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైడ్రాపై శాసనసభలో స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఎస్‌వోటీ, గ్రేహౌండ్స్ తరహాలోనే తమ హయాంలో హైడ్రా తెస్తున్నామని వివరించారు. హైదరాబాద్‌లో ఇంటి నెంబర్లు మార్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రపంచంతో పోటీ పడేలా చేసేందుకే సంస్కరణలు తెస్తున్నామని అన్నారు. వైఎస్ఆర్ ఓఆర్ఆర్ నిర్మిస్తే కొందరు దాన్ని తాకట్టు పెట్టారని, ఓఆర్ఆర్‌ను తాకట్టు పెట్టిన వారు సభ నుంచి పారిపోయారని విమర్శించారు. హైదరాబాద్‌లో సరస్సులు మాయమవుతున్నాయి. నాలాల కబ్జాలతో హైదరాబాద్ అతలాకుతలమవుతోంది. మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్ సాగర్‌కు జలాల తరలింపునకు ప్రణాళిక సిద్ధం చేశాం. రూ.6వేల కోట్ల ప్రతిపాదనలు ప్రధాని, జల శక్తిశాఖ మంత్రికి ఇచ్చాం. గతంలో -వివరాలు2లో

## ప్రైవేటు కంటే గొప్పోళ్ళు మనకు ఉపాధ్యాయులు

25 వేల మందికి పదోన్నతులు
ఎల్బీ స్టేడియంలో ఉపాధ్యాయులతో భేటీలో సీఎం రేవంత్

2



### దేశంలోనే టాప్ టెన్ సంస్థలు

## అమరావతిలో ఉండాలి

### 8352 చదరపు కిలోమీటర్ల పరిధిలో రాజధాని

అమరావతిని కనెక్ట్ చేసేలా కృష్ణా నదిపై ఆరు బ్రిడ్జిలు
ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేలా పలు సంస్థలకు అవకాశం
సిఆర్‌డిఏ అథార్టీ పై చర్చించిన సీఎం చంద్రబాబు

**అమరావతి ఆగస్ట్ 2 (నిఘా న్యూస్):** గత ప్రభుత్వం తగ్గించిన సీఆర్డీయే పరిధిని మళ్లీ పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. సంపదసృష్టి కేంద్రంగా అమరావతి ప్రాంతాన్ని మార్చే వారికి భూ కేటాయింపులు జరపాలని సీఎం సూచించారు. గతంలో జరిపిన భూ కేటాయింపులపై పునఃసమీక్ష చేసి ఆసక్తి చూపే, పెట్టుబడులు పెట్టగలిగే సంస్థలకే అవకాశం ఇవ్వాలన్నారు. ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేందుకు ఎలాంటి సంస్థలను ఆహ్వానించాలి, ఎవరికి భూములు కేటాయించాలనే అంశంపై చర్చించారు. సంస్థలు తమ కార్యాలయాల ఏర్పాటుకు గడువు రెండేళ్లు పొడిగిస్తూ సమావేశంలో నిర్ణయించారు. సచివాలయంలో సీఆర్డీయే అథారిటీ 36వ సమావేశం జరిగింది. గతంలో 130 సంస్థలకు జరిగిన భూ కేటాయింపులు, వాటి ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. గతంలో ల్యాండ్ పొందిన వాళ్లు మళ్లీ ఎన్నిరోజుల్లో నిర్మాణాలు చేపట్టాలనే అంశంపై చర్చించారు. మొత్తం 12 అంశాలపై ప్రధానంగా చర్చ జరిగింది. దేశంలో -వివరాలు2లో

## 25 శాతం పెరిగిన... తెలంగాణ రెవెన్యూ రాబడులు

### రాష్ట్ర స్థితిగతులపై కాగ్ నివేదిక విడుదల

**హైదరాబాద్ ఆగస్ట్ 2(నిఘా న్యూస్)** తెలంగాణ శాసనసభలో 2023 మార్చితో ముగిసిన ఏడాదికి రాష్ట్ర స్థితిగతులపై కాగ్ నివేదిక విడుదల చేసింది. రాష్ట్ర జీఎస్‌డీపీ 2021-22తో పోలిస్తే 2022-23లో 16 శాతం పెరిగిందని అందులో పేర్కొంది. రెవెన్యూ రాబడులు గణనీయంగా 25 శాతం మేర పెరిగాయి. రెవెన్యూ రాబడుల వృద్ధి రేటు ఒక శాతం తగ్గింది. సొంత పన్నుల రాబడి గణనీయంగా 17 శాతం పెరిగింది. సాగునీటి ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ.2,06,977 కోట్లకు పెరిగింది. 2023 మార్చి -వివరాలు2లో

## ఏపీలో ఎక్సైజ్ శాఖ కొత్త పాలసీ



ఆరు రాష్ట్రాలలో అధ్యయనానికి అధికారులు
అక్టోబర్‌లో కొత్త పాలసీ విధానం
మద్యం పాలసీపై చంద్రబాబు సమీక్ష

**అమరావతి ఆగస్ట్ 2(నిఘా న్యూస్)** ఎక్సైజ్ శాఖ కొత్త పాలసీ రూపకల్పనపై ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. పాలసీ రూపకల్పనకు వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేయాలని నిర్ణయించింది. ఆరు రాష్ట్రాల్లో అధ్యయనం కోసం నాలుగు టీంల ఏర్పాటు చేయగా... ఒక్కో టీంలో ముగ్గురు చొప్పన అధికారులు ఉండనున్నారు. ఈ మేరకు సిఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష చేపట్టారు. మంత్రి కొల్లు రవీంద్ర పలువురు అధికారులు సమీక్షలో పాల్గొన్నారు. రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, కర్ణాటక-తెలంగాణ, తమిళనాడు-కేరళ రాష్ట్రాలకు నాలుగు బృందాలు వెళ్లి అధ్యయనం చేయనున్నారు. ఆయా రాష్ట్రాల్లోని ఎక్సైజ్ పాలసీ, షాపులు, బార్లు, ధరలు, మద్యం కొనుగోళ్లు, నాణ్యత, చెల్లింపుల విధానం, డిజిటల్ పేమెంట్ అంశాలపై బృందాలు అధ్యయనం చేయనున్నాయి. ట్రాక్ అండ్ ట్రేస్, డీ-ఎడిక్షన్ సెంటర్ల నిర్వహణ వంటి అంశాలపైనా అధికారులు దృష్టి సారించనున్నారు. ఆయా రాష్ట్రాల్లోని అత్యుత్తమ విధానాలపై ప్రభుత్వానికి -వివరాలు2లో

## నీట్ లీకేజీ బీహార్, జార్ఖండ్‌లకే పరిమితం



2

పరీక్షను రద్దు చేయాల్సిన అసవరం లేదు మరోమారు కీలక వ్యాక్యలు చేసిన సుప్రీం



2

## వైసీసీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స



### విద్యార్థుల మృతి కేసును...

## సీబీఐకి అప్పగించిన హైకోర్టు

బరి తెగించిన పోలీసు..
మున్సిపల్ అధికారులు ప్రవర్తన
విచారణకు బదిలీ చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు

**న్యూఢిల్లీ ఆగస్ట్ 2(నిఘా న్యూస్)** ఢిల్లీలోని ఓ ఐఏఎస్ స్టడీ సెంటర్ బేస్‌మెంట్‌లో మునిగి శిక్షణ పొందుతున్న ముగ్గురు అభ్యర్థులు మృతి చెందిన కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ సిబ్బికి బదిలీ చేస్తున్నట్లు ఢిల్లీ హైకోర్టు వెల్లడిరచింది. ఘటన తీవ్రత, అవినీతి అధికారుల పాత్ర ఉండే అవకాశం దృష్ట్యా దర్యాప్తులో ప్రజలకు ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. ఈ దర్యాప్తు పర్యవేక్షణ కోసం సీనియర్ అధికారిని -వివరాలు2లో

# జాబ్ క్యాలెండర్ విడుదల

మొదటి పేజీ తరువాయి



అందులో పొందుపర్చారు. ఈ మేరకు జాబ్ క్యాలెండర్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రకటించారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో గ్రూప్–1 పరీక్షలు అక్టోబరులో, గ్రూప్–2ను డిసెంబరులో, గ్రూప్–3 నవంబరులో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్దం పాటు అధికారంలో ఉన్నా, నిరుద్యోగులకు న్యాయం జరగలేదన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం చేయడంలో భాగంగా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు సార్లు గ్రూప్ 1 ఎగ్జామ్ రద్దు అయిందని, ఉద్యోగాల భర్తీ ప్రక్రియ గందరగోళంగా మార్చారని ఆరోపించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ ఐఏఎస్ లతో రెండు కమిటీలు ఏర్పాటు చేసి, వారి సూచనల్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

# జాబ్ క్యాలెండర్ బోగస్

మొదటి పేజీ తరువాయి



బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఆయన నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. దమ్ముంటే అశోక్‌నగర్‌కు వచ్చి, నువ్వు ఇచ్చిన జాబ్ క్యాలెండర్ కరెక్ట్ అని చెప్పమని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డికి సవాలు విసిరారు. ఈ 8 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం ఇచ్చిందని అక్కడ ఉన్న నిరుద్యోగులతో చెప్పించాలన్నారు. అలా చేస్తే మేమందరం రాజీనామా చేస్తామని సవాలు విసిరారు. రెండు లక్షల ఉద్యోగాలు బోగస్ అని కేటీఆర్ అన్నారు. ఈ విషయం విరీకు కూడా తెలుసని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి అన్నారు. విరీరిచ్చిన జాబ్ క్యాలెండర్ బోగస్ అని తెలుసు అయినా కూడా పిల్లల్లో ఉద్వేగాల్ని రెచ్చగొట్టేవిధంగా లేని ఒక వాతావరణం నిర్మాణం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. విరీ క్యాలెండర్ బోగస్. అందులో ఉద్యోగాలే లేవు. అందులో తారీఖులు తప్ప ఏవిరీ లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్‌పై చర్చ పెట్టమంటే రాష్ట్ర ప్రభుత్వం పారిపోయిందని ఎద్దేవా చేశారు. సిగ్గులేకుండా మళ్లీ మా ఎమ్మెల్యేలను సాటి ఎమ్మెల్యేతో ఒక బజారు భాషలో తిట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి, శాసనభకు చీకటి రోజు అని ఆయన వ్యాఖ్యానించారు. దుర్మార్గమైన పద్ధతిలో నిన్న, మొన్న మా అక్కల్ని అవమానించారని ఇవాళ ఒక సభ్యుడు అమ్మ, అక్క అని తిడుతుంటే శాడిస్టు మాదిరిగా ముఖ్యమంత్రి పైశాచిక ఆనందం పొందుతూ అందర్నీ ఉసిగొల్పుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఒక శాడిస్టు ముఖ్యమంత్రిలా వ్యవహరిస్తున్నారని రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి తప్పకుండా తెలంగాణ యువత తప్పకుండా రేవంత్ రెడ్డికి తగు రీతిలో సమాధానం చెబుతుందని హెచ్చరించారు. ఎక్కువ రోజులు డ్రామా నడవదని స్పష్టం చేశారు. ఈ ఐదారు రోజుల శాసన సభ సమావేశాల్లో ప్రభుత్వం తేలిపోయిందని కేటీఆర్ అన్నారు. గవర్నమెంట్‌లో విషయం లేదు. కేవలం ఊదరగొట్టే ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఏవిరీ లేవని తేలిపోయిందని కాబట్టే ఈ బజారు భాషతో మమ్మల్ని రెచ్చగొడుతున్నారని తెలిపారు. మంచిగా మాట్లాడుతుంటే కావాలనే ఉసిగొల్పి ప్రజల దృష్టి మరల్చే ఒక చీప్ ట్రిక్స్‌కు చేస్తున్నారని మండిపడ్డారు. ఈయన చీఫ్ మినిస్టర్ కాదు చీప్ మినిస్టర్ అని ఎద్దేవా చేశారు. ఒక శాడిస్టు ముఖ్యమంత్రిగా పైశాచిక ఆనందం పొందుతూ ఆడబిడ్డలను అవమానిస్తూ ఎమ్మెల్యేలను బూతులు తిట్టిస్తూ ఇష్టమొచ్చినట్టు ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని అన్నారు. అందుకే అసెంబ్లీలో నిరసన చెప్పి బయల్దేరి గన్‌పార్క్ వద్దకు వచ్చి.. మా శాసన సభ్యులు, మండలి సభ్యులు అందరం వచ్చి మా నిరసన చెబుతున్నామని పేర్కొన్నారు. ఇకపోతే హైదరాబాద్ విరీద కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చి అబద్దాలు చెబుతుందని కేటీఆర్ మండిపడ్డారు. ఆ విషయంలో కూడా తప్పకుండా ప్రభుత్వాన్ని తూర్పార పడుదామని అనుకున్నామని చెప్పారు. కానీ బజారు భాషలో మాట్లాడేసరికి మా అక్క కోవ లక్ష్మీ దుఃఖం ఆపుకోలేక, తమను బయటకు తీసుకొచ్చారని తెలిపారు. ఈ శాసనసభలో తెలంగాణ ప్రజలకు న్యాయం చేసే ముచ్చట్లు లేవని.. కేవలం కాంగ్రెస్ పార్టీ డ్రామాలు, కాంగ్రెస్ పార్టీ నాటకాలు తప్ప ఏవిరీ లేవని మండిపడ్డారు. అప్పులు, అప్పులు అని ఇన్ని రోజులు తప్పుడు కూతలు కూశారని చెప్పారు. అప్పులు లేవు.. ఈ రాష్ట్రం రెవెన్యూ సర్‌ప్లస్ స్టేట్ అని మేం ఎస్టాబ్లిష్ చేస్తే ఇవాళ నోరు మూసుకున్నారని తెలిపారు. అనేక విషయాలను డైవర్ట్ చేయడానికే మా అక్కల విరీద నోరుపారేసుకుని కావాలని ప్రజల దృష్టి మరల్చే ఓ చిల్లర ప్రయత్నం చేస్తున్నాడు.ఈ చిల్లర ముఖ్యమంత్రి అని మండిపడ్డారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని గ్రహించాలని తెలంగాణ ప్రజలను విజ్ఞప్తి చేశారు. జాబ్ క్యాలెండర్‌పై అసెంబ్లీలో చర్చించాలని అడిగితే రెండు నిమిషాలు కూడా టైమ్ ఇవ్వలేదన్నారు. నాలుగు పేపర్ల విరీద ఇష్టం వచ్చింది రాసుకొచ్చి జాబ్ క్యాలెండర్ అంటున్నారని విమర్శించారు. తెలంగాణ శాసనసభ దుశ్శాసనసభగా మారిందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులను రెచ్చగొట్టి కాంగ్రెస్ గెలిచింది. అధికారంలోకి వచ్చాక జాబ్ క్యాలెండర్ ఇస్తామని ప్రకటనలు చేశారు.

### 25 శాతం పెరిగిన...

# తెలంగాణ రెవెన్యూ రాబడులు

మొదటి పేజీ తరువాయి




నాటికి పూర్తి కావాల్సిన 20 ప్రాజెక్టుల అంచనా వ్యయం పెరిగింది. రూ.2,749 కోట్ల మేర ద్రవ్యలోటు తక్కువ చేసి చూపించారు. 2022%–%23లో ప్రభుత్వం ఇచ్చిన రుణాలు, అడ్వాన్స్‌లు 150 శాతం మేర పెరిగాయి. సొంత రాబడి లేని సంస్థలకు ప్రభుత్వం రుణాలు ఏర్పాటు చేసింది. 2022%–%23 బ్జడెట్ వెలుపలి రుణాలు రూ. 1,18,629 కోట్లుగా అంచనా. ఆయా రుణాలకు ప్రభుత్వం తదుపరి రుణాలుగా రూ.17,829 కోట్లు అందించింది. రాష్ట్రాభివృద్ధి రుణాలపై వడ్డీపై ఖర్చు తక్కువగా అంచనా వేస్తున్నారు. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లను భారీగా అంచనా వేస్తున్నారు. ఏపీ నుంచి తెలంగాణ విద్యుత్ కంపెనీలకు బకాయిలు రాలేదు. ఇళ్లు, గొర్రెల పంపిణీ, ఆయిల్‌పామ్ పథకాల నిధులు ఖర్చు కాలేదు. దళితబంధు, రుణమాఫీ పథకాలకు కేటాయింపుల్లో భారీగా ఖర్చు కాలేదని కాగ్ తన నివేదికలో పేర్కొంది.

# కళ్ళముందే కబ్జాలవుతున్న చెరువులు నాళాలు

మొదటి పేజీ తరువాయి

రాత్రి 11 తర్వాత విచ్చలవిడిగా గంజాయి దొరికేది. ఇప్పుడు హైదరాబాద్‌లో ఎవరికైనా గంజాయి అమ్మే దమ్ముందా? పబ్బు, ఫామ్‌హౌస్‌ల్లో డ్రగ్ రాకెట్లతో ఎవరికి సంబంధం ఉందో చర్చించే దమ్ముందా అన్నారు. గంజాయి అంటే జడుసుకునేలా చేస్తున్నామని అన్నారు. శాంతిభద్రతల విషయంలోనూ కఠినంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. భారాస నేతలు సభలో ఉన్నప్పుడు డ్రగ్ రాకెట్లపై చర్చకు సిద్ధం. మాకు అందరి జాతకాలు తెలుసు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నందున కొన్ని అంశాలపై చర్చించట్లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి భిన్నాభిప్రాయాలు ఉన్నా హైదరాబాద్ అభివృద్ధికి వారిద్దరూ కృషి చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా చెప్పారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డును వైఎస్ఆర్ మణిహారంగా తీర్చిదిద్దారని రేవంత్ రెడ్డి కొనియాడారు. ఓఆర్ఆర్ లోపల నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు హైడ్రాను సిద్ధం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. లాంగ్వేజ్, నాలెడ్జ్ వేర్వరని కేటీఆర్ తెలుసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హితవు పలికారు. అవతలి వారిని అవహేళన చేయకూడదనే అవగాహన ఆయన ఉండాలన్నారు. గత ప్రభుత్వంలో గజ్వేల్‌కు ఇచ్చిన నీరు శ్రీపాద ఎల్లంపల్లి పైప్ లైన్‌కు బొక్కపెట్టి తీసుకెళ్లినట్లు సీఎం ఆరోపించారు. దానం నాగేందర్ సభలో మాట్లాడితే తప్పేంటని, ఓ సభ్యుడికి మైక్ ఇవ్వొద్దనే అధికారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఎక్కడిదని సీఎం ప్రశ్నించారు. బీఆర్ఎస్ సభ్యుల తీరును ఓపికతో చూస్తున్నామని.. కోమటిరెడ్డి, సంపత్‌ని గత సభలో ఏం చేసారో మనం చూడలేదా? అని అన్నారు. ఓ అరడజను మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దు చేస్తే గాని వారికి బుద్ధి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో కాళేశ్వరం కట్టడం, కూలడం రెండూ జరిగిపోయినట్లు రేవంత్ రెడ్డి అన్నారు. అయినా ఇంతవరకు ఎలాంటి డీపీఆర్ లేదని, కానీ మూసీ అభివృద్ధి పనులు మొదలు పెట్టకముందే కేటీఆర్ డీపీఆర్ అడుగుతున్నారని ముఖ్యమంత్రి మండిపడ్డారు. మూసీ కబ్జాలను త్వరలోనే తొలగిస్తామని వెల్లడిరచారు. అలాగే అక్రమంగా నిర్మించిన 10,800ఇళ్లు మూసీపై ఉన్నాయని, వారందరికీ ప్రత్యామ్నాయం చూపించి భూమి కేటాయిస్తామన్నారు. హైదరాబాద్‌లో రోడ్లపై నీరు ఆగకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గుర్తించిన 141ప్రాంతాల్లో డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఉంటారని, ఆఫీసులకే పరిమితం అయిన అధికారులను ఫిజికల్ పోలిసింగ్ చేపిస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. అధికారులు రోడ్లపైకి రాకపోతే తానే వస్తానంటూ సీఎం చెప్పారు. బీఆర్ఎస్ హయాంతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రైమ్ రేటు తగ్గినట్లు సీఎం చెప్పుకొచ్చారు. అవసరాన్ని బట్టి ఒక్కో ప్రభుత్వ సంస్థను ఒక్కో సందర్భంలో తీసుకొచ్చారని, అలాగే ఇప్పుడు కాంగ్రెస్ హైడ్రాను తీసుకువస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. హైదరాబాద్ 300 ఏళ్ల క్రితమే అద్భుతంగా డిజైన్ చేయబడిరదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అవాస్తవాలు ప్రచారం చేసి బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని, రాష్ట్రాన్ని బలహీనం చేయాలని చూస్తున్నారని రేవంత్ మండిపడ్డారు. హైదరాబాద్ సిటీ విస్తరిస్తోందని కాబట్టే హైడ్రాను తీసుకొచ్చామని అన్నారు. 2వేల చ.కీ.విరీ వరకు హైడ్రాను విస్తరిస్తామని తెలిపారు. హైడ్రాను 12 జోన్లుగా విభజించి.. జోన్ కు ఓ ఆఫీసర్ ను పెడతామన్నారు.గతంలో కండ్లముందే చెరువులు, నాలాలు కబ్జాకు గురైయ్యాయని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని గుర్తుచేశారు. లా అండ్ ఆర్డర్ విషయంలో కఠినంగా ఉంటామని సీఎం తెలియజేశారు. నాలాలు, చెరువులు కబ్జా చేయాలంటే వణుకు పుట్టేలా చర్యలు తీసుకుంటామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. హైదరాబాద్ విస్తరిస్తుందనే ప్రపంచ దేశాల్లో స్టడీ చేసి హైడ్రాను రూపొందించామని ముఖ్యమంత్రి అన్నారు. నిజాం, ఉస్మాన్ సాగర్ వల్లే ఈరోజు హైదరాబాద్ కు తాగునీరు అందుతున్నందని తెలిపారు. మూసీని లండన్ థేమ్స్ నదిగా సుందరీకరణ చేస్తామని తెలిపారు. మూసీ రివర్ ప్రాజెక్ట్ కోసం గ్లోబల్ టెండర్ల పిలుస్తామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిర్మించారని గత ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డును రూ.7వేల కోట్లకు తాకట్టు పెట్టిందని విమర్శించారు.

# ప్రైవేటు కంటే గొప్పోళ్ళు మనకు ఉపాధ్యాయులు

## 25 వేల మందికి పదోన్నతులు.. ఎల్బీ స్టేడియంలో ఉపాధ్యాయులతో భేటీలో సిఎం రేవంత్

హైదరాబాద్ ఆగస్ట్ 2(నిఘా న్యూస్) తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ భవిష్యత్ ఎక్కడుందని ఈ క్షణం తనను అడిగితే వేలాది మంది ఉపాధ్యాయుల రూపంలో ఎల్బీ స్టేడియంలో ఉందని చెబుతానని ఉద్ఘాటించారు. ఎల్బీ స్టేడియంలో శుక్రవారం 30 వేల మంది ఉపాధ్యాయులతో సీఎం రేవంత్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఉపాధ్యాయులే తమ ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్‌లు అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 25వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాం. 30 వేల మందిని బదిలీ చేశాం. ప్రతినెలా ఒకటో తేదీనే జీతాలు మీ ఖాతాలో పడేలా చూసే బాధ్యత మాది. ఈ సమ్మేళనంలో రాజకీయం, స్వప్రయోజనం లేదు. తెలంగాణ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని అన్నారు. పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లడం ఆత్మగౌరవం అని తల్లిదండ్రులు భావించాలి. అందుకు అందరం కలిసి కృషి చేయాలి. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను నియమిస్తాం. పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తాం.. ఆ బిల్లు ప్రభుత్వమే చెల్లిస్తుంది. పేద పిల్లలు, దళిత వర్గాల పిల్లలు చదువుకుని బాగు పడితేనే రాష్ట్రం బలపడుతుంది. దిల్లీలో మూడుసార్లు కేజ్రీవాల్ గెలిచింది బస్తీల్లో పాఠశాలలు మెరుగుపరచడం వల్లే. మళ్లీ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఉండాలంటే విరీరు పేదలకు చదువు చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.ప్రభుత్వ బడుల్లోనే చదువుకుని తాను ఈ స్థాయికి వచ్చానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. 30వేల ప్రభుత్వ పాఠశాలల్లో 26లక్షల మంది విద్యార్థులు ఉన్నారన, తల్లిదండ్రులు వారి భవిష్యత్‌ను ఉపాధ్యాయుల చేతుల్లో పెట్టారని వివరించారు. రాష్ట్రం వస్తే విద్యా విధానం బాగుపడుతుందనుకున్నాం.. ఉపాధ్యాయుల గౌరవం పెరుగుతుందనుకున్నామని చెప్పారు. కోదండరాం, హరగోపాల్, చుక్కా రామయ్య లాంటి వాళ్లకు గొప్ప గౌరవం దక్కుతుందని అనుకున్నామని కానీ తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఏం జరిగిందో చూశామని అన్నారు. గత పాలకులు ఉపాధ్యాయులను ఏ విధంగా అవమానించారో చూశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ బడ్జెట్‌లో విద్యకు 10శాతం కేటాయించాలని భావించాం. కానీ హావిరీల అమలు దృష్ట్యా 7.3శాతం అంటే రూ.21వేల కోట్లకు పైగా కేటాయించాం. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న 30వేల పాఠశాలల్లో 26లక్షల విద్యార్థులు చదువు కుంటున్నారు. 10వేల ప్రైవేట్ పాఠశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో విరీకంటే గొప్ప టీచర్లున్నారా, మౌలిక సదుపాయాలు లేకపోవడమే ఇందుకు కారణం కావచ్చు. టీచర్లు తేనెతుట్టె లాంటి వాళ్లు.. హాని చేయాలని చూస్తే తీనెటీగల్లా ఎదురుదాడికి దిగుతారు. ప్రభుత్వంపై ఉద్యోగులకు నమ్మకం కలిగించేందుకు ప్రతీ నెలా 1వ తేదీనే జీతాలు అందించేలా చర్యలు తీసుకున్నాం. పదిహేనేళ్లుగా పెండిరగ్‌లో ఉన్న టీచర్ల ప్రమోషన్ల అంశాన్ని పరిష్కరించాం. విరీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పడానికే ఈ సమావేశం ఏర్పాటు చేశాం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ భవిష్యత్ మా చేతుల్లో కాదు..విరీ చేతుల్లో ఉందని చెప్పేందుకే ఈ సమావేశం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే నేను ఈ స్థాయికి చేరా. తెలంగాణ బలపడాలి అంటే మనందరం కార్యదీక్షతో పనిచేయాలని అన్నారు.

# దేశంలోనే టాప్ టెన్ సంస్థలు అమరావతిలో ఉండాలి

మొదటి పేజీ తరువాయి

టాప్ 10 కాలేజీలు, స్కూల్స్, ఆసుపత్రులు అమరావతిలో ఏర్పాటు కావాలన్నారు. 2015లో తెచ్చిన జీవో నెంబర్ 207 ప్రకారం 8352 చదరపు కిలోవిరీటర్ల పరిధిలో రాజధాని ఉంటుందని సీఎం వివరించారు. గతంలో గుర్తించిన విస్తీర్ణమే సీఆర్డీయే పరిధి అని సీఎం స్పష్టం చేశారు. మంగళగిరి మున్సిపాలిటీలో కలిపిన గ్రామాలను మళ్లీ వెనక్కి తేవాలని అధికారులకు సూచించారు. కుట్రపూరితంగా తెచ్చిన ఆర్ %–%5 జోన్ పైనా సమావేశంలో చర్చించారు. గత ప్రభుత్వం చట్టవ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాలపై లోత్కెన సవిరీక్ష జరుపుతున్నామని అధికారులు సీఎంకి వివరించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం, నాలుగు లేన్లుగా కరకట్ట నిర్మాణంపై ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఆర్డీయే కోసం 32 కన్‌స్టలెంట్లను తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పురపాలకశాఖ మంత్రి నారాయణ, సీఆర్డీయే కమిషనర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం మంత్రి నారాయణ విరీడియాతో మాట్లాడుతూ హ్యాపీ నెస్ట్ ప్రాజెక్టును తిరిగి ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. సీఆర్డీయేలో కొత్తగా 778 మంది ఉద్యోగులను నియమించుకుంటామన్నారు. సీఆర్డీయే కోసం 32 మంది కన్‌స్టలెంట్లను తీసుకోవడానికి అథారిటీ నిర్ణయించిందన్నారు. సీడ్ క్యాపిటల్ నిర్మాణం విషయంలో సింగపూర్ ప్రభుత్వంతో ఉన్న ఒప్పందాన్ని గత ప్రభుత్వం రద్దు చేసిందని మండిపడ్డారు. ఈ విషయంలో తిరిగి సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలని నిర్ణయించామన్నారు. క్యాపిటల్ సిటీ ఎంత వరకు ఉంటే అంత వరకు కరకట్ట రోడ్డు నిర్మాణం ఉంటుందన్నారు. అమరావతిలోని ఈ%–%5, 11, 13, 15 రోడ్లను ఎన్‌హెచ్‌కు కలిపేలా చర్యలు తీసుకుంటామన్నారు. అమరావతికి ఈఆర్ఆర్, ఓఆర్ఆర్‌లు అమరావతిని కనెక్ట్ చేసేలా కృష్ణా నదిపై ఆరు బ్రిడ్జిలు ఉంటాయన్నారు. అమరావతిని కనెక్ట్ చేసేలా కృష్ణా నదిపై ఆరు బ్రిడ్జిలు వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. ఐకానిక్ బ్రిడ్జిల నిర్మాణమే చేపట్టనున్నట్టు తెలిపారు. ఆర్%–%5 జోన్ అంశం ప్రస్తుతం కోర్టులో ఉందన్నారు. న్యాయ పరిశీలన అనంతరం దానిపై తదుపరి కార్యాచరణ చేపడతామన్నారు. స్టార్టప్ ఏరియాపై సింగపూర్ ప్రభుత్వాన్ని తిరిగి సంప్రదించాలని అథారిటీ సమావేశంలో నిర్ణయించామని తెలిపారు. ఈ సమావేశంలో మొత్తం 12 అంశాలపై చర్చించారు. గతంలో 130 సంస్థలకు జరిగిన భూ కేటాయింపులు, ప్రస్తుత పరిస్థితిపై ముఖ్యమంత్రి మాట్లాడారు. గతంలో భూమి పొందిన వారు, మళ్లీ నిర్మాణాలు చేపట్టే అంశంపై సీఎం చర్చించారు. ఏపీ ఎడ్యుకేషన్ హబ్‌గా కావడానికి ఎలాంటి సంస్థలను ఆహ్వానించాలి, ఎవరికి భూములు కేటాయించాలనే అంశంపై సమావేశంలో ముఖ్యమంత్రి చర్చించారు. సంపద సృష్టికి కేంద్రాలుగా అమరావతిని మార్చేవారికి భూ కేటాయింపులు చేసినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. రైతులు ఆరోజు సీఎం విరీద నమ్మకంతో ఒక్క లిటిగేషన్ లేకుండా ఇచ్చారు. ఈ రోజు వారికి ఎంత కౌలు ఉందో అదే ఐదేళ్ల పాటు కొనసాగిస్తారు. అమరావతి పెన్షన్లు కూడా ఇదేలా మరో ఐదేళ్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. అథారిటీలో గతంలో ఎంత ఉందో అంతే ఉండేలా చర్యలు తీసుకుంటాం. దీని వల్ల పల్నాడు, బాపట్ల అథారిటీలు కూడా ఉంటాయి వాటి ఏరియా తగ్గుతుంది క్యాపిటల్ సిటీ 217 చదరపు కిలోవిరీటర్లుగా నిర్ణయించాం వీటిలో 4 గ్రామాలను మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్‌లో కలిపింది. సీఆర్డీఏ కమిషనర్ ర్యాఫ్ట్ ఫౌండేషన్ వద్ద నీటిని తోడేస్తామన్నారు చెన్నై ఐఐటీ బృందం చూశాక అ పని చేయాలని సూచించామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# ఏపీలో ఎక్సైజ్ శాఖ కొత్త పాలసీ

మొదటి పేజీ తరువాయి

నాలుగు బృందాల అధికారులు నివేదికను సమర్పించ నున్నారు. ఈ నెల 12వ తేదీలోగా నివేదికలు సమర్పించాలని నాలుగు అధ్యయన బృందాలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సెప్టెంబర్ నెలాఖరు నాటికి కొత్త ఎక్సైజ్ విధానాన్ని సిద్ధం చేసేలా ఏపీ సర్కార్ ప్రణాళికలు రూపొందిస్తోంది. అక్టోబర్ నెల నుంచి కొత్త ఎక్సైజ్ పాలసీని ఏపీ ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో ఏపీలో అమలులో ఉన్న మద్యం విధానం మారనుంది. కొత్త పాలసీని తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నహాలు చేస్తుంది. నాటి వైసీపీ ప్రభుత్వం మద్యం కొనుగోలు, విక్రయాల్లో అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని, జే బ్రాండ్‌తో నాణ్యత లేని మద్యాన్ని సరఫరా చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుకున్నారని కూటమి నేతలు ఆరోపించారు. మద్యం, ఇసుక, నేరాలపై తీవ్రస్థాయిలో ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి రాష్ట్రంలో నూతన ఎక్సైజ్ పాలసీని తీసుకురానున్నది. నివేదికలు అందిన తరువాత సెప్టెంబర్ చివరి వారం నాటికి గాని, అక్టోబర్ మొదటి వారం నుంచి గాని నూతన ఎక్సైజ్ పాలసీని అమలులోకి తీసుకురానున్నారు.

# నీట్ లీకేజీ బీహార్, జార్ఖండ్‌లకే పరిమితం

న్యూఢిల్లీ ఆగస్ట్ 2(నిఘా న్యూస్) నీట్ యూజీ 2024 పరీక్ష ప్రశ్నపత్నం లీకేజీ వ్యవహారంలో సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ పరీక్షను రద్దు చేయాల్సిన అవసరం లేదంటూ ఇటీవల కీలక తీర్పునిచ్చిన ధర్మాసనం.. అందుకుగల కారణాలను వివరిస్తూ శుక్రవారం మళ్లీ తీర్పు వెలువరించింది. ఈసందర్భంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ లోపాలను ధర్మాసనం ఎత్తిచూపింది. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే లోపాలను సరిదిద్దుకోవాలని సూచించింది. నీట్ పేపర్ లీకేజీలో ఎలాంటి వ్యవస్థీకృత ఉల్లంఘనలు చోటుచేసుకోలేదు. పరీక్ష పవిత్రతను దెబ్బతీసేలా విస్తృత స్థాయిలో లీక్ జరగలేదు. ప్రశ్నపత్రం లీకేజీ జార్ఖండ్‌లోని హజారీబాగ్, బిహార్‌లోని పట్నా వరకే పరిమితమైంది. దానిపై దర్యాప్తు జరుగుతోంది. అందుకే మేం పరీక్షను రద్దు చేయాలనుకోలేదు. అయితే, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో కొన్ని లోటుపాట్లు ఉన్నాయి. విద్యార్థుల భవితకు సంబంధించిన అంశంలో ఇలాంటివి చోటుచేసుకోవడం సరికాదు. ఈ సమస్యను కేంద్రం ఈ ఏడాదే పరిష్కరించాలి. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్టీయేదేనని సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈసందర్భంగా ఎన్టీయే పనితీరు, పరీక్షల్లో సంస్కరణల కోసం నియమించిన ఇస్రో మాజీ చీఫ్ కె.రాధాకృష్ణన్ నేతృత్వంలోని కమిటీకి సుప్రీంకోర్టు పలు ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్యానెల్‌ను మరింత విస్తరించాలని పేర్కొంది. పరీక్షా విధానంలో లోపాలను సరిదిద్దడానికి అవసరమైన చర్యలపై కమిటీ సెప్టెంబరు 30లోగా తమ నివేదికను అందజేయాలని ఆదేశించింది. పరీక్షా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అంతర్జాతీయ సాంకేతిక సంస్థల సాయం తీసుకోవాలని సూచించింది. ఈ నివేదిక అందిన తర్వాత అందులోని అంశాలను అమలుచేసే అంశంపై రెండు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని కేంద్రం, విద్యాశాఖను ధర్మాసనం ఆదేశించింది. ఈ ఏడాది నీట్ ప్రవేశపరీక్ష మే 5న దేశవ్యాప్తంగా 4,750 కేంద్రాల్లో జరిగింది. దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు రాశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు సాధించారు. హరియాణాలోని ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు తొలి ర్యాంక్ రావడంతో అనుమానాలు తలెత్తాయి. దీంతో పేపర్ లీకేజీ, ఇతర అక్రమాలపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం నీట్ యూజీ పరీక్షను మళ్లీ నిర్వహించాల్సిన అవసరం లేదని తీర్పు వెలువరించింది. మళ్లీ పరీక్ష పెడితే 24 లక్షల మంది ఇబ్బంది పడతారని కోర్టు అభిప్రాయపడిరది.

# వల్లభనేని వంశీ కోసం గాలింపు

మొదటి పేజీ తరువాయి

దాడి కేసులో వంశీ ప్రధాన అనుచరుడు యూసఫ్ పఠాన్‌ను అరెస్ట్ చేశామని వివరించారు. యూసఫ్ పఠాన్ ఉన్న కారులోనే వంశీ ఉన్నట్లు ప్రచారం జరిగిందని, ఆయన ఇంకా దొరకలేదని పోలీసులు అన్నారు. మరో అనుచరుడు రమేశ్‌ని గురువారం రాత్రి అరెస్ట్ చేశామన్నారు. వంశీ ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నామని, హైదరాబాద్, గన్నవరం సహా పలు ప్రాంతాల్లో వంశీ కోసం గాలిస్తున్నట్టు వివరించారు. కాగా వల్లభనేని వంశీని పోలీసులు అరెస్ట్ చేశారంటూ వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. గన్నవరం దగ్గరలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారని, పోలీస్ స్టేషన్‌కు తరలించారంటూ వార్తలు వచ్చాయి. గన్నవరం టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసులో వల్లభనేని వంశీ ఏ71గా ఉన్నారు. ఈ కేసులో ఇప్పటివరకు 21 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన వారిలో చాలా మంది దాడికి ప్రోద్భలం ఇచ్చింది వల్లభనేని వంశీయేనని వాంగ్మూలం ఇచ్చారు. దీంతో వంశీని కూడా అరెస్ట్ చేయాలని పోలీసులు భావిస్తున్నారు.

### తెలుగు వర్సిటీకి

# సురవరం పేరు

హైదరాబాద్, ఆగస్ట్ 2 (నిఘా న్యూస్): తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాప రెడ్డి పేరును పరిశీలిస్తున్నట్లు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అందరూ సహకరిస్తే సురవరం ప్రతాప రెడ్డి పేరు పెడదామని ఆయన సభ్యులను కోరారు. ఈ ప్రతిపాదనపై కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రతిపాదన చేశారు. సురవరం ప్రతాప రెడ్డి గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ వైతాళికుడని అన్నారు. ఈ ఆలోచన చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కూనంనేని చెప్పారు. సురవరం ప్రతాప రెడ్డి పేరు అందరూ ఆమోదించాలని సభలోని సభ్యులకు ఆయన పిలుపునిచ్చారు. తన బహువిధ రచనా ప్రక్రియల ద్వారా, నిద్రావస్థలో ఉన్న తెలుగు జాతిని జాగృతం చేసిన వైతాళికుల్లో సురవరం ప్రతాపరెడ్డి ఎన్నదగినవారు. 1896 మే 28న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్‌తాలూకా బోరువెల్లి గ్రామంలో జన్మించిన ఆయన గోల్కొండ పత్రిక సంపాదకులుగా, సమాజ సేవకుడిగా, బహుగ్రంథకర్తగా, భాషా పరిశోధనల ద్వారా ఆంధ్రుల సంస్కృతిని పరివ్యాపితం చేసిన ప్రయోక్తగా తెలుగుజాతికి చిరపరిచితులు. కానీ, అనేక కారణాల వల్ల ఆయనకు నిజంగా రావాల్సినంత ఖ్యాతి దక్కలేదేమో అనిపిస్తుంది. అందుకు, స్వతస్సిద్ధమైన ఆయన స్వభావం కూడా కొంతవరకు కారణమై ఉండొచ్చు. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన ఆయన ప్రచారం కోసం అర్రులు చాచింది ఎప్పుడూ లేదు. సాధికారికంగా ఆయన చెప్పే ప్రతి అంశంలోనూ నిశిత పరిశీలనా, పరిశోధనా దృష్టి, లోత్కెన విషయ పరిపక్వత వాటన్నింటికీ మించిన మానవీయత– నిజాయతీ తొణికిసలాడుతుంటాయి. ప్రచార కండూతి ఏ కోశానా కనిపించదు. కారణం ఏద్కెనా, సురవరం ప్రతాపరెడ్డికి అర్హమైన హేతుబద్ధమైన స్థానం కల్పించక పోవడం వల్ల ఆయన నష్టపోయినదానికన్నా తెలుగు జాతి నష్టపోయిందే ఎక్కువ. రాజకీయ, సాహిత్య, సంగీతా దిరంగాల్లో తెలుగునాట లబ్ధప్రతిష్టుల్కెన 75 మంది నాటి ప్రముఖుల పేర్లను ఆంధ్ర సచిత్ర వార పత్రికల్లో ధారావాహికంగా ప్రచురించారు. అందులో సురవరం ప్రతాపరెడ్డి వంటి బహుముఖ ప్రజ్ఞాశాలికి చోటు దక్కక పోవడం విచిత్రం.

### విద్యార్థుల మృతి కేసును...

# సీబీఐకి అప్పగించిన హైకోర్టు

మొదటి పేజీ తరువాయి

నియమించాలని సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌ను ఆదేశించింది. ఈ సందర్భంగా దిల్లీ పోలీసులు, మున్సిపల్ అధికారులు చెప్పిన సమాధానాలపై హైకోర్టు మండిపడిరది. మౌలిక సదుపాయాల గురించి పట్టించుకోకపోవడం మున్సిపల్ అధికారులకు అలవాటుగా మారిందని దిల్లీ ఉన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. విద్యార్థులు ఎలా బయటకు రాలేక పోయారనే విషయం అర్థం కావడం లేదంటూ పోలీసులు, మున్సిపల్ అధికారులు చెప్పడంపై హైకోర్టు ధర్మాసనం మండిపడిరది. ఈ కేసులో ఎస్‌యూవీ డ్రైవర్‌ను అరెస్టు చేయడంపైనా తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ‘ఇంకా నయం ఘటన జరిగిన ప్రాంతంలో వాహనం నడిపినందుకు కారు డ్రైవర్‌ను అరెస్టు చేసినట్లుగా బేస్‌మెంట్‌లోకి వరద వచ్చిందని చెప్పి వర్షపు నీటికి చలాన్ వేయలేదు‘ అంటూ అధికారుల తీరుపై పెదవి విరించింది. కోచింగ్ సెంటర్ ఘటన దర్యాప్తును సీబీఐకి అప్పగించడాన్ని ఆందోళన చేస్తోన్న సివిల్స్ అభ్యర్థులు స్వాగతించారు. ఈ చర్యతోన్కెనా వాస్తవాలు బయటకు వస్తాయని ఆశిస్తున్నామని అన్నారు. అయితే, ఘటన సమయంలో ల్కెబ్రరీలో ఎంతమంది ఉన్నారన్న దానిపై సమాచారం లేదని ఈ వివరాలు బయటకు వెల్లడిరచాలని డిమాండు చేశారు.

# వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స

విశాఖపట్నం ఆగస్టు 2 (నిఘా న్యూస్) వైసీపీ అధినేత వైయస్ జగన్ సంచల నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ పేరును వైయస్ జగన్ ప్రకటించారు. ఉమ్మడి విశాఖ జిల్లా నేతలతో సమావేశమైన ఆయన వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.చివరకు బొత్స అభ్యర్థిత్వాన్ని జగన్ ఖరారు చేశారు. కూటమి తరపున ఎవరు బరిలోకి దిగుతారు అనేది తెలియాల్సి ఉంది. ఈ నెల 30న పోలింగ్ జరగనుండగా సెప్టెంబర్ 3న ఓట్ల లెక్కింపు ఉండనుంది. వంశీకృష్ణ యాదవ్ పై వేటుపడటంతో ఈ ఎమ్మెల్సీ స్థానం ఖాళీ అయింది.



భారత త్రివర్ణ పతాక శిల్పి మూడు రంగుల జాతీయ జెండాను రూపొందించిన పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా వారి మనవడు జీవిఎన్ నరసింహారావు దంపతులను బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల్ మాజీ శాసనసభ్యుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ దంపతులు సన్మానిస్తున్న దృశ్యం.
*-హైదరాబాద్, ఆగస్టు 2 (నిఘా న్యూస్):*

## మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన బిజెపి నేత



**మేడ్చల్, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీకి నూతనంగా వచ్చిన కమిషనర్ స్వామిని బిజెపి నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రం రెడ్డి ,అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, నాలుగో వార్డ్ కౌన్సిలర్ అమరం సరస్వతి, మున్సిపల్ అధ్యక్షుడు ఉషిగారీ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ ముక్కిడిగల్ల మహేష్, సీనియర్ నాయకులు జైత్వాల కిషన్, మలిగే అశోక్, బీజేవైఎం జనరల్ సెక్రటరీ సుంకు నవీన్ తదితరులు పాల్గొని మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు సహకరించాలని కోరడం జరిగిందని తెలిపారు.

## మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం



**తూప్రాన్, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని దాతరపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు నిర్వహించుకున్నారు. మందకృష్ణ మాదిగకు పాలాభిషేకం, పూలభిషేకం చేస్తూ ఆయనను కొనియాడారు. ఎమ్మార్పీఎస్ కార్యకర్తల ముఖాలలో చిరు మందహాసం గ్రామంలో సీట్లు పంచుకొని సంబరాలు చేసుకోవడం జరిగింది. సుప్రీం కోర్టు తీర్పు స్వాగతించదగ్గ నిర్ణయమని ఏబిసిడి ఎస్సీ వర్గీకరణను సాధించిన మంద కృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాట ఫలితం బానిస సంకెళ్ల నుండి విముక్తి చేసినట్లు అయిందని గ్రామంలోని యువకులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎమ్మార్పీఎస్ దండోరా గ్రామ అధ్యక్షుడు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు బాబు, యూత్ అధ్యక్షులు లక్ష్మణ్, కొలిచెలిమె సాయిబాబు, బ్రాహ్మణపల్లి బాబు, సీనియర్ నాయకులు కొలిచిలిమె మల్లేశం, కొలిచెలిమె సురేష్, నరసింహులు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, అశోక్ మాదిగ, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## పెండింగ్ పనులపై కార్పొరేటర్ సమీక్ష



**నాచారం, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** నాచారం డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్ సెలవుపై పోవడంతో ఇన్చార్జ్ ఇంజనీర్ గా వచ్చిన స్రవంతితో డివిజన్ కార్పొరేటర్ శాంతి డివిజన్ సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా నాచారం ఓల్డ్ విలేజ్లో ఇదివరకు మంజూరైన 30 లక్షల 50 వేల రూపాయల ఫండ్స్ రెన్యువల్ చేయాలని అలాగే ఇదివరకే మంజూరైన ఎస్డిఎఫ్ ఫండ్స్ పనులు ప్రారంభమయ్యేలా చూడాలని అలాగే రైతు బజార్ పక్కన ప్రతిపాదించిన మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ కు కావలసిన సాయిల్ టెస్ట్ తక్షణమే చేయించాలని సూచించారు. అలాగే నాలా డీసిల్టింగ్ పనులు జరగటంలేదని తక్షణమే పనులు జరిగేలా చూడాలని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ బిఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేఖర్ వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల అరెస్టు



**నారాయణపేట, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో 2019-2024 సంవత్సరంలో సర్పంచులు సిసి రోడ్లు, గ్రామ పంచాయతీ భవనాలను నిర్మాణాలు చేయడం జరిగింది. గ్రామ పంచాయతీ లో పెండింగ్ ఉన్న బిల్లుల గురించి ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో ముందస్తుగా దామరగిద్ద మండల మాజీ సర్పంచుల ను దామరగిద్ద పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. గట్మున్నపల్లి మాజీ సర్పంచ్ సుభాష్ సర్పంచ్ కే లాలప్ప, సుద్ద బండ తండా సర్పంచ్ దేవేందర్.లను దామరగిద్ద పిఎస్ లో అరెస్టు చేయడం జరిగింది.

# శ్రీకాకుళంలో జోరందుకున్న వ్యవసాయ పనులు

**శ్రీకాకుళం, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాల ప్రభావంతో ఖరీఫ్ పనులు జోరందుకున్నాయి. జూన్లో సాధారణంగా కురవాల్సిన వర్షం కంటే తగ్గినా, జూలైలో కురిసిన వర్షాలతో ఈ సీజన్లో సాధారణం కంటే అదనంగా వర్షం కురిసింది. వంశధార, నాగావళి నదుల్లో నీటి ప్రవాహం కొంతవరకు పెరగడంతో అధికారులు కాలువల ద్వారా నీటిని విడిచిపెడుతున్నారు. విస్తారంగా కురిసిన వర్షాలకు చెరువులు నిండడంతో, వాటి ఆయుకట్టు కింద ఉన్న భూములకు పుష్కలంగా సాగునీరందుతోంది. పంట కాలువల్లో నీరు నిండుగా ప్రవహిస్తుండడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. మొత్తం మీద సాగునీటి ఇబ్బందులు తీరడంతో ఖరీఫ్ సీజన్లో సాగు ఆశాజనకంగా ఉంది. జిల్లాలో ఈ ఖరీఫ్లో అన్నిరకాల పంటలు కలిపి 4,21,655 ఎకరాల్లో వేస్తారని వ్యవసాయాధికారులు అంచనా వేశారు. అదేవిధంగా వరి పంటను 3,87,323 ఎకరాల్లో వేస్తారని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఖరీఫ్లో జూలై ఒకటో తేదీ నాటికి అన్నిరకాల పంటలు కలిపి 24,148 ఎకరాల్లో విత్తనాలు వేశారు. అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాలతో నాలుగు వారాల వ్యవధిలో పంటల సాగు అమాంతంగా పెరిగింది. అదేవిధంగా వరి పంట సాగు 19,990 ఎకరాల నుంచి 2,25,778 ఎకరాలకు పెరిగింది. మొక్కజొన్న పంటను 25,270 ఎకరాల్లో వేస్తారని లక్ష్యంగా నిర్ణయించగా, ప్రస్తుతం 19,438 ఎకరాల్లో వేశారు. మినప పంట 172.5 ఎకరాల్లో సాగు చేస్తారని అంచనా వేయగా, ఇప్పటివరకు 28 ఎకరాల్లో వేశారు. వేరుశనగ పంటను 730 ఎకరాల్లో విత్తనాలు వేయాల్సి ఉండగా 183 ఎకరాల్లో వేశారు. పత్తి 3,888 ఎకరాలకు గానూ 1890 ఎకరాల్లో, గోగు పంట 142.5 ఎకరాలకు గానూ ఐదు



ఎకరాల్లో, చెరుకు 3,485 ఎకరాలకు గానూ 435 ఎకరాల్లో వేశారు. రాగులు, నువ్వులు ఇప్పటివరకు ఒక్క ఎకరాలోనూ విత్తనాలు పడలేదు.ఆ మండలాల్లో వరి సాగు బాగుజిల్లాలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం కురిసిన మండలాల్లో సాగు పరిస్థితులు ఆశాజనకంగా ఉన్నాయి. సరుబుజ్జిలి మండలంలో 12,845 ఎకరాల్లో వరి వేయాలని లక్ష్యంగా నిర్ణయించగా 11,990 ఎకరాల్లో (93 శాతం) వేశారు. పాతపట్నం మండలంలో 17,120 ఎకరాల్లో వరి వేయాలని లక్ష్యంగా నిర్ణయించుకోగా, ఇప్పటివరకు 14,875 ఎకరాల్లో (87 శాతం) వేశారు. ఎల్ఎన్పేటలో 10,738 ఎకరాలకు గానూ 8,763 ఎకరాల్లో (82 శాతం) వరి సాగు అయింది. కొత్తూరులో 14,318 ఎకరాలకు గానూ 11,538 ఎకరాల్లో (81 శాతం) సాగు నమోదైంది.

# కల్వకోల్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ సంబరాలు

**మహేశ్వరం, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మక మైనదని ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి బక్కని రవి మాదిగ అన్నారు. మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామంలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును హర్షిస్తూ కల్వకోలు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సీట్లు పంచడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి బక్కని రవి మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఏ బి సి డి వర్గీకరణ పోరాటంలో సుదీర్ఘకాలంగా ఎన్నో మిలిటెంట్ పోరాటాలు చేయడం జరిగిందన్నారు. జైలు జీవితం గడిపిన ఉద్యమ నాయకులకు త్యాగాలను గుర్తిస్తూ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమర వీరులకు నిరంతరం పోరాటంలో భాగస్వాములైన త్యాగధనులకు జాతి భవిష్యత్తు కోసం పోరాటం చేసి ఉద్యమ వీరులకు విజయాన్ని అంకితం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొండల లక్ష్మణ్ మాదిగ, గోవర్ధన్ మాదిగ శంకరయ్య,



మహేందర్ మాదిగ, అశోక్ మాదిగ, శేఖర్ మాదిగ, రాజు చంద్రయ్య, బబ్బులు కొండని శీను మాదిగ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్... ఫాదర్ జోసెఫ్ పై పోలీసులకు ఫిర్యాదు

- చిన్నారితో అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటనలు పునరావృతం కాకూడదు
- ఉప్పల్ యువజన కాంగ్రెస్ నేతలు

**ఉప్పల్, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్ 2వ తరగతి విద్యార్థినిపై 9వ తరగతి విద్యార్థి లైంగిక యత్నం విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, యూత్ నాయకులు స్కూల్ వద్దకు చేరుకుని వివరాలు తెలుకునే ప్రయత్నం చేశారు. స్కూల్ యాజమాన్యం విషయం బయటకు తెలియకుండా చేస్తున్నారని స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని భాధితులకు న్యాయం చేయాలని నిందితులను కఠినంగా శిక్షించాలని ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ డిమాండ్ చేశారు. విద్య బుద్ధులు నేర్పవలసిన పాఠశాలలో ఇలాంటి సంఘటన జరగడం నిజంగా సిగ్గచేటని పేర్కొన్నారు. అనంతరం స్కూల్ యజమాన్యం, ఫాదర్ జోసెఫ్ కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎస్సై చిరంజీవికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో



యూత్ కాంగ్రెస్ నాయకులు బజార్ నవీన్ గౌడ్, కప్పర సాయికిరణ్ గౌడ్ అశోక్, ప్రశాంత్ రెడ్డి, రంగుల శేఖర్, చంద్రశేఖర్, భాను భాస్కర్ రాజు,రాఘవేంద్ర, శివకాంత్ జయంత్, బాబు అన్న,సునీల్ రెడ్డి, రేవంత్, మహేష్, మల్లీ నాగరాజు చింటూ రఘు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యాన ఉత్పత్తి కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు

### జిల్లా ఉద్యాన అధికారి బి.దశరథ రామిరెడ్డి

**చంద్రగిరి, ఆగస్ట్ 2 (నిఘా న్యూస్):** చంద్రగిరి మండలంలోని ఐతేపల్లి, భీమవరం గ్రామాలలోని శ్రీలక్ష్మి కృష్ణ ఉద్యాన ఉత్పత్తి దారుల రైతు సంఘానికి చెందిన కలెక్షన్ సెంటర్లను తిరుపతి జిల్లా ఉద్యాన అధికారి బి.దశరథ రామిరెడ్డి శుక్రవారం ఉద్యాన అధికారిణి ఎస్.శైలజతో కలిసి తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ మామిడిలో కొమ్మ కత్తిరింపుల అనంతరం పొలంలో లోతు దుక్కులు చేసుకుని పది సంవత్సరముల పై బడిన చెట్లకు వంద కేజీలు పశువుల ఎరువు,ఐదు కేజీలు సింగిల్ సూపర్ ఫాస్ఫేట్,రెండు కేజీలు యూరియా,1.5 కేజీ పొటాష్ ఎరువులను చెట్టు మొదలు నుండి మూడు అడుగుల దూరంలో ఒక అడుగు వెడల్పుతో 15 సెంటీమీటర్ల లోతులో పాదులు చేసి ఎరువులను వేసుకుని మట్టితో మూసి నీరు పెట్టాలని తెలిపారు. రైతులు పది సంవత్సరముల లోపు వయసుగల మామిడి తోటలలో జనుము,జీలుగ,పిల్లి పెసర వంటి పచ్చిరొట్ట ఎరువులను ఎకరాకు 10-15 కేజీలు చల్లుకుని పూత



వచ్చే ముందు దశలో పొలంలో దున్నుకోవాలని పేర్కొన్నారు.ఈ విధంగా చేయడం వలన భూమిలో కర్బన శాతం పెరగడమే కాకుండా మొక్కకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, చెట్లు బెట్ట వాతావరణ పరిస్థితులను తట్టుకుంటుందని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జనవాసాల మధ్య పశువుల పాక

### దుర్గంధం దోమలతో ఇబ్బంది పడుతున్న హేమ నగర్ వాసులు

**బోడుప్పల్, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ వైద్యాధికారులు పేర్కొంటూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. అయితే బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అవేవీ పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి.బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 10వ వార్డు పరిధిలోని హేమ నగర్ రోడ్ నెంబర్ -9 ప్రధాన రహదారిపై పశువుల పాక వల్ల రోజు హేమా నగర్ కాలనీవాసులు నరకయాతన పడుతున్నారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన తమకేమీ పట్టనట్టు వివరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పశువుల పాక నిర్వాహకులు సాయంత్రం గేదెలకు దోమలు కుట్టకుండా గడ్డితో పొగ పెడుతున్నారు. దీంతో కాలనీ అంతా పొగమయమై ప్రజలు అయోమయానికి లోనవుతున్నారు. పేడ నిల్వ ఉంచడంతో విపరీతంగా దుర్వాసన, ఈగలు,దోమల విజృంభన వల్ల



డెంగ్యూ మలేరియా వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన గురవుతున్నారు. పశువులను కడిగిన నీరు, పేడ నీరుతో కలిసి దుర్గంధమైన రోడ్డుపై మారుతుంది. మురికి నీరు పోయేందుకు ఏలాంటి సౌకర్యం లేకపోవడంతో రోడ్డు పక్కన వదిలేసి చేతులు దులుపుకున్నారు. ఒక్కోసారి రోడ్డుపై పారడంతో రోడ్డు గుండా వెళ్లే వాన దారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పక్కనున్న ఐశ్వర్య అపార్ట్మెంట్స్, ఎదురుగా ఉన్న ఎస్ఎస్ఎస్ అపార్ట్మెంట్ వాసుల పడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావు, పేడ నీరు దుర్గంధ మయమై రోడ్డుపై పారి విపరీతమైన దుర్వాసన రావడంతో మూడు రోజుల క్రితం ఎస్-ఎస్ఎస్ అపార్ట్మెంట్ వాసుల ఫిర్యాదు చేశారు. మున్సిపల్ అధికారుల్లో స్పందన లేదు. బోడుప్పల్ మున్సిపల్ అధికారులు స్పందించకుంటే కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని హేమ నగర్ వాసుల పేర్కొన్నారు.

## నారాయణ పేటలో ఆపరేషన్ ముస్కాన్

### నారాయణపేట జిల్లా ఎస్పీ



**నారాయణపేట, ఆగస్ట్ 2 (నిఘా న్యూస్):** జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించడానికి ప్రభుత్వం వివిధ రకాల చర్యలను చేపడుతున్నదని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇది సామాజిక ఆర్థిక సమస్యతో ముడిపడి ఉన్నదని దీనిని రూపు మాపేందుకు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి కిరాణా షాపులలో, పొలం పనులలో, ఇంటి నిర్మాణ పనులలో, గొర్రెల కాపరిగా, హోటళ్లలో బాల కార్మికులుగా పనిచేస్తున్న 38 మంది బాలలను గుర్తించడం జరిగింది. అందులో 33 మంది బాలికలు, 5 బాలురు కలరు, వారిని సంబంధిత అధికారుల ద్వారా వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించామని, అలాగే బాలలను పనిలో పెట్టుకున్న వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని, పనిలో పెట్టుకున్న ఓనర్లకు ముగ్గురికి 39 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

## వర్గీకరణపై సుప్రీం తీర్పు హర్షణీయం

### ఆది ఆంధ్ర ఎస్సీ జిల్లా కన్వీనర్ వై.చలపతిరావు



**శ్రీకాకుళం, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** ఎస్సీల వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఎస్సీ ఆది ఆంధ్ర జిల్లా కన్వీనర్ న్యాయవాది వై.చలపతిరావు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్న ఉద్యోగులు లెక్కలు తీసి విద్య, ఉద్యోగాలలో వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని అన్నారు. ఎస్సీ ఉప కులాల్లో వెనుకు బాటు తనాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వాలు సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ కులంలో బాగా వెనుకబడిన తరగతుల అభ్యున్నతకు తగు చర్యలు చేపట్టి,ఆర్థిక అసమానతలు నిర్మూలించినందుకు క్రిమిలేయర్ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు.ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని తెలిపారు.

## మేడ్చల్ లో 38 కోట్లతో...

### ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులు

### స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ మర్రి దీపిక



**మేడ్చల్, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** అమృత్ 2.0 లో భాగంగా మేడ్చల్ మున్సిపాలిటీకి మంజూరు అయినటువంటి 5 ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకుల నిర్మాణానికి, ప్రజా ఆరోగ్య డిప్యూటీ ఇంజినీర్ యాదయ్య, మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక రెడ్డి స్థానిక వార్డు కౌన్సిలర్లతో కలిసి 6,8,10,11,14 వార్డులలో స్థల పరిశీలన నిర్వహించడం జరిగినది. ఈ సంధర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణంలో మంచి నీటి సరఫరా సధుపాయాలను మెరుగుపరచడానికి అమృత్ 2.0 లో పధకం ద్వార రూపాయలు 38 కోట్ల వ్యయంతో ఐదు ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ నిర్మాణాలకు అనుకూలంగా ఉన్నటువంటి స్థలాలను పరిశీలించడమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మణికంఠ గౌడ్, నాగరాజు, శివ కుమార్ యాదవ్, సుహాసిని, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ డి ఈ విజయ లక్ష్మీ, వర్క్ ఇన్స్పెక్టర్ విగ్నేష్, మెగా ఇంజినీరింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 15 ఏళ్లలోపు పిల్లలకు జేఈ వ్యాక్సినేషన్

### అంతర్జాతీయ తల్లి పాల దినోత్సవంలో కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ



**మేడ్చల్, ఆగస్టు 2(నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో గల అంగన్ వాడీ కేంద్రంలో 9నెలల నుండి 15ఏళ్లలోపు పిల్లలకు జేఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం,తదనంతరం తల్లి పాల వారోత్సవాల కార్యక్రమంలో కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ దోమకాటు వల్ల సంక్రమించే మెదడు వాపు వ్యాధి సోకకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ రోజు వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అంగన్ వాడీ కేంద్రంలో 9 నెలల పిల్లల నుండి 15 సంవత్సరాల పిల్లల వరకు జేఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.అదే విధంగా ప్రతి ఒక్కరూ తల్లి పాల ప్రాముఖ్యత గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. తల్లి పాల విశిష్టతను విస్తృత స్థాయిలో ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు.తల్లి తన బిడ్డకు ఇవ్వగల మొట్టమొదటి కానుక తల్లిపాలేనన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎన్ఎం రజని,అంగన్ వాడీ టీచర్లు ఇందిరా, ధనలక్ష్మి,ఆశా వర్కర్లు సునీత,వసంత మహిళలు,పిల్లలు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది,అంగన్ వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**రామంతాపూర్, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** శాఖపరమైన మరమ్మత్తులు చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఈనెల మూడవ తేదీ శనివారం రామంతపూర్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏ ఈ ఎస్ రాములు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి 11:30 గంటల వరకు కెన్యా గ్రౌండ్స్ మెయిన్ రోడ్, గోకుల్ నగర్, ప్రగతి నగర్ ప్రాంతాలలో, మధ్యాహ్నం 1:30 గంటల నుంచి 3. 30 గంటల వరకు విశాల్ బిల్డింగ్, గణేష్ నగర్, గుప్తా గార్డెన్, అరోరా కాలేజీ ప్రాంతం, మధ్యాహ్నం ఒంటి గంట నుండి మూడు గంటల వరకు ఎండోమెంట్ కాలనీ, గోకుల్ నగర్, ఆర్టీసీ కాలనీ, రామ్ శంకర్ నగర్, ఈస్ట్ శ్రీనివాసపురం ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, వ్యాపారస్తులు, వ్యాపారవేత్తలు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మృతుడి కుటుంబానికి ఎక్స్ గ్రేషియ

### రాచకొండ సిపి సుధీర్ బాబు



**మల్కాజిగిరి, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** రాచకొండ కమీషనరేట్ పరిధి ఆర్మ్ హెడ్ క్వార్టర్ లో పనిచేస్తున్న జి.రాజు మార్చిలో అనారోగ్యంతో మరణించారు. ఆయనకు రావాల్సిన ఎక్స్ గ్రేషియాను భార్య తిరుపతమ్మకు అందజేశారు. నేరేడ్ మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో సీపీ సుధీర్ బాబు చేతుల మీదుగా 7,99,685 రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఈ సందర్భంగా సీపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రా రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కలుషితమైన మిషన్ భగీరథ నీళ్లు



**లోకేశ్వరం, ఆగష్టు 2 (నిఘా న్యూస్):** మండల కేంద్రమైన లోకేశ్వరంతో పాటు ఆయా గ్రామాలలో మిషన్ భగీరథ నీళ్లు పసుపుపచ్చ రంగులో కలుషితమై నిరు వస్తున్నాయని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ నీరు ఫిల్టర్ చేసి స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందించే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ నీళ్లను ప్రతి ఇంటికి ఇస్తున్న సంగతి తెలిసిన విషయమే.అలాంటిది మిషన్ భగీరథ అధికారుల పరివేక్షణ లేక నిండు నిర్లక్ష్యంతో మిషన్ భగీరథ కులాయి నీళ్లు స్వచ్ఛమైన నీరుగా రాకుండా కలుషితమై పసుపు రంగులో వస్తుండడంతో తాగడానికి అనువుగా లేకపోయినా, గత్యంతరం లేక వాటిని తాగి రోగాల బారిన పడుతున్నామని గ్రామ ప్రజలు వాపోతున్నారు. అసలే వర్షాకాలం వ్యాధులు ప్రభవిల్లె అవకాశం ఎక్కువ అలాంటింది ఈ నీరు తాగితే రోగాల భారిన పడతమని బయపడుతున్నారు. నల్లలో నుంచి బకెట్లు బిందెలలో పడిన నీటిని చూడగానే భయంకరంగా కనిపిస్తున్నాయి. అధికారులు, స్పందించి మిషన్ భగీరథ నీళ్ల కలుషితం కాకుండా స్వచ్ఛమైన నీటిని అందించాలని ప్రజలు కోరారు.

# మృతుల కుటుంబాలకు ఓదార్పు



**డోర్నకల్, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి గంగాధర్. శుక్రవారం మండలంలోని బూరుగుపాడు గ్రామంలో గత నెల అంజయ్య పీకె. ముత్తయ్య మృతి చెందడంతో మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించిన గంగాధర్ వారి వెంట ఉయ్యాలవాడ మాజీ సర్పంచ్ తాళ్లూరి రామయ్య కాంగ్రెస్ నాయకులు వంకాయలపాటి రామారావు, మాజీ ఉపసర్పంచ్ డబ్బా శ్రీను, గ్రామ కాంగ్రెస్ నాయకులు నందిగామ రామ్ రెడ్డి,చింత రెడ్డి అనంతరెడ్డి కొత్త ఉపేందర్ సోమన బోయిన నరసింహ రావు పిట్టల సర్వేశ్ సందీప్ నల్ల సురేష్ ఆదిమల్ల సైదులు. కందుల సత్యం నల్ల పుల్లయ్య పాల్గొన్నారు.

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థనలు



**హైదరాబాద్, ఆగస్ట్ 2 (నిఘా న్యూస్):** ప్రముఖ సంఘ సేవకుడు, ఉద్యోగుల ఆశాజ్యోతి టీఎన్జీవో యూనియన్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎన్.హుస్సేన్ ముజీబ్ తనయుడు సయ్యద్ అసదుద్దీన్ వారి బంధువులు సయ్యద్, నవాజుద్దీన్, మొహమ్మద్ బలాలుద్దీన్ పవిత్ర పుణ్యక్షేత్రం సౌదీ అరేబియాలో ఉమ్రా చేసి క్షేమంగా హైదరాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సేవా రత్న పురస్కార గ్రహీత, టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం.ముజీబ్ హుసేని అన్ని రంగాలలో అభివృద్ధి చెంది మంచి పదవులను చేపట్టాలని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, విద్యావేత్త, అడ్వకేట్ మహమ్మద్ అఖ్తర్ షరీఫ్, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ మాజీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ డాక్టర్ అఖ్తర్ అలి ఆకాంక్షించారు.

# మల్కాజిగిరిలో.. మాదిగల జర్నలిస్ట్ ఫోరం సంబరాలు



**మల్కాజిగిరి, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగిన దశాబ్దాల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అని ఎం ఆర్ పి ఎస్ జాతీయ కార్యదర్శి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ అన్నారు. మాదిగల ఆకాంక్షను దేశ ప్రధాని నెరవేర్చారని వినాయక్ నగర్ కార్పొరేటర్ రాజ్య లక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం మల్కాజిగిరి ఆనంద్ బాగ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ పై కోర్టు తీర్పును స్వాగతిస్తూ మాదిగ జర్నలిస్టు ఫోరం మల్కాజిగిరి జిల్లా ఇంచార్జ్ మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడారు. ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు రామచందర్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఎన్. వినయ్ లు పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మిఠాయిలు పంచుకొని సంబరాలు చేశారు. ఏడు దశాతాబ్దాల ఆకాంక్ష, మూడు దశాబ్దాల సుదీర్ఘ పోరాటంతో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన హామీ మేరకు సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు కోసం కమిటీని వేసి వేగవంతం చేసిన మోడీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సాగించిన రిజర్వేషన్ ఫలాలు అందరికీ పంచడమే ఈ తీర్పు ఉద్దేశం అని పేర్కొన్నారు. 30 సంవత్సరాలుగా తన జాతి కోసం కష్ట నష్టాలను ఎదుర్కొని భారత ప్రధాని నరేంద్ర మోడీని సైతం ఒప్పించిన ఘనత మంద కృష్ణ మాదిగది అన్నారు. సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు ఎలాంటి ఆటంకం లేకుండా తీర్పు తీసుకువచ్చిన మహా నాయకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన మాట ప్రకారం తీర్పు తొందరగా వచ్చేందుకు కమిటీని వేసి సహకరించినందుకు ఎస్సీ ఎస్టీల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎంఆర్ పిఎస్ రాష్ట్ర నాయకులు లక్ష్మణ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ రాష్ట్ర నాయకులు జాన్, జన్ను నరేష్, తుపాకుల రమేష్, ప్రభాకర్, వినయ్, అభి, బిజెపి నాయకులు ఓం ప్రకాష్, సాయి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో.. తల్లి పాల వారోత్సవాలు



**కారేపల్లి, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** సింగరేణి మండల పరిధిలోని గాంధీనగర్ సెక్టర్, చీమలపాడు సెక్టర్ పరిధిలో తల్లిపాల వార్షికోత్సవాలు సూపర్వైజర్రమణ,గీతబాయ్ఆధ్వర్యంలోనిర్వహించారు.తల్లిపాల వార్షికోత్స వాలలో భాగంగా చీమలపాడు గ్రామంలో అంగన్వాడి సెంటర్ నందు సూపర్వైజర్ తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేశారు. చీమలపాడు ఆరోగ్య ఉపకేంద్రం వద్ద అంగన్ వాడి టీచర్స్, ఆశా వర్కర్స్, కలిసి తల్లిపాల ప్రాముఖ్యతను అనంతరం గ్రామంలో తల్లులకు క్షుణ్ణంగా తల్లిపాల గురించి వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామేపల్లి ప్రాజెక్టు సిడిపిఓ ఆదేశాల ప్రకారం తల్లిపాల వార్షికోత్సవాలలో చీమలపాడు ప్రాజెక్టులో తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగిందని అన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే మొదట గంటలలోపు వచ్చే ముర్రుపాలను బిడ్డకు అందించడం పట్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, బిడ్డ ఆరోగ్యం వంతంగా ఉంటారని అన్నారు. తల్లిపాలు సృష్టిలో క్షీరథ జాతికి చెందిన ప్రతి జీవి తన బిడ్డ జన్మించే మొదటి ఆహారం పాలుగా అందిస్తారని, పసిపిల్లలకు ఎంతో శ్రేష్ఠమైనవన్నీ, తల్లిపాలు తాగితే పిల్లలు ఎంత బరువు ఉండాలో అంతే ఉంటారని, అధిక బరువు, అసలు బరువు లేకపోవడం వంటి సమస్యలు ఎక్కువగా రావని, తల్లిపాలు తాగితే పెరిగే పిల్లలకు భవిష్యత్తులో డయాబెటిస్, ఒబేసిటీ, సమస్యలు రాకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ స్టాప్ కళ్యాణి, ఏఎన్ఎం నాగమణి, అమృతమ్మ, రాధాబాయి, రజిత, కళ్యాణి, శారద, మేరీ, అరుణోదయ తదితరులు పాల్గొన్నారు.

# మరో అంబేద్కర్ గా మందకృష్ణ

### సుప్రీం తీర్పుతో సంబరాల్లో మాదిగలు




**కాప్రా, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన సందర్భంగా కాప్రా సర్కిల్ పరిధి హెచ్ బీ కాలనీలో మాదిగలు సంబరాలు జరుపుకున్నారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎస్సీ మోర్చా మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు వంగ బాలరాజ్, ఎంఆర్ పిఎస్ సీనియర్ నాయకులు పొలేపాక అంజయ్య, మల్లేష్, ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ ప్రధాన మంత్రి నరేద్ర మోడీ, మంద కృష్ణ మాదిగ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం మేడ్చల్ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు జంగ బాలరాజ్, పొలేపాక అంజయ్య మాట్లాడుతూ మూడు దశాబ్దాల మాదిగల అలుపెరగని పోరాటం, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మరో అంబేద్కర్ మంద కృష్ణ మాదిగ నాయకత్వ ఫలితం, దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో ఏబిసిడి వర్గీకరణ తీర్పు సాధించాం అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగవ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఎనుముల మహేష్ కుమార్ మాదిగ, మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి రాంప్రదీప్, డివిజన్ బిజెపి జనరల్ సెక్రెటరీ రాజేశ్వర్, బిజెపి రాష్ట్ర యువ నాయకుడు సందీప్ యాదవ్, భాస్కర్ రెడ్డి, నవీన్ గౌడ్, యాకుబ్, పరమేశ్వర్ కుమార్, నరేష్ ముదిరాజ్, మహేష్, శ్రీధర్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు మహిళలు యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లోకేశ్వరంలో తల్లి పాల వారోత్సవాలు



**లోకేశ్వరం, ఆగష్టు 2 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో వైద్య అధికారి డాక్టర్ తేజస్విని, అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో వారం రోజుల పాటు తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించారు. తల్లి పాల ప్రాముఖ్యత, తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అరుంధతి, తెలియజేశారు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలో తల్లి పసుపు రంగులోని చిక్కటి పాలు (ముర్రుపాలు)బిడ్డ కు అమఅతం లాంటివి అని వివరించారు. తల్లి పాలు సంపూర్ణ ఆహారం అని అన్నారు. వీటిలో బిడ్డకు అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయనీ, అలాగే వ్యాధి నిరోధక శక్తి కలుగుతుందని చెప్పారు. బిడ్డకు మొదటి 6 నెలలు తల్లి పాలే సంపూర్ణ ఆహారమన్నారు. ఆరు నెలలు దాటిన తరువాత తల్లి పాలతోపాటు అనుబంధ ఆహారం కూడా ఇస్తారని తెలిపారు. తల్లిపాలు శిశువును న్యుమోనియా, అతిసార వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడతాయని తేజస్విని, తెలిపారు. పిల్లల మేధస్సు ను మెరుగుపరచడంలో తల్లి పాలు సహాయపడతాయన్నారు. ముఖ్యంగా గర్భిణి స్త్రీలకు, బాలింతలకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి లోను తల్లి పాల వారోత్సవాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మరియా, శాలిమ, అంగన్వాడీలు సురేఖ, విజయ, ముత్తమ్మ, కల్పన, లత, చెందుతాయి, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ విడుదల పట్ల హర్షం

### ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు రామవత్ సంతోష్




**అచ్చంపేట, ఆగస్ట్ 2 (నిఘా న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరు వెంకట్, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో బట్టి విక్రమార్క జాబ్ క్యాలెండ ప్రకటించినందున, ఎన్ ఎస్ యూ ఐ ఆధ్వర్యంలో నిరుద్యోగులతో కలిసి స్వీట్లు తినిపించుకొని ఆనందాన్ని వ్యక్తపరచడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షులు సంతోష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు యువత వైపే ఉంటుంది. నిరుద్యోగులకు న్యాయం చేయాలని మొన్నటికి మొన్న డీఎస్సీని వెయ్యడం జరిగింది. ఏకకాలంలోనే రైతులకు రుణమాఫీ చేయడం దేశంలో ఇప్పటివరకు ఏ ప్రభుత్వాలు చేయని విధంగా చేయడము అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీకి ముందుకు కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షులు రామావత్ సంతోష్, అచ్చంపేట తాలూకా అధ్యక్షులు లడ్డు యాదవ్ ప్రధాన కార్యదర్శి సోహెల్ మండల వర్కింగ్ అధ్యక్షులు అంజి యాదవ్ బద్రీనాథ్ ముఖ్య నాయకులు మాజీ ఎంపీపీ రామనాథం. మాజీ ఎంపిటిసి రాములు.ఐ ఎన్ టీ యూ సి తాలూకా అధ్యక్షులు మైబెల్లి, ముత్యాలు, రాజేష్, నరేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**లోకేశ్వరం, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** మండలంలోని గడ్చందా గ్రామానికి చెందిన చిన్నయ్య, మొహాల గ్రామానికి చెందిన సాయన్నకు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణరావు పటేల్ సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ సిరిపురం రత్నాకర్రావు, ప్రధానకార్య దర్శి సుధీర్రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకర్రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ షఫీ, సాయిప్రసాద్, తదితరులున్నారు.

# వసతి గృహాల్లో సమస్యల తిష్ఠ



**విశాఖపట్నం, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** పెరిగిన ధరలకు అనుగుణంగా మె స్ చార్జీలు పెంచాలని ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం విశాఖ జిల్లా అధ్యక్షుడు విశ్వనాథ్ డిమాండ్ చేశారు. వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించాలని జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద విద్యార్థులతో కలిసి శుక్రవారం ఆందోళన నిర్వహించారు.జిల్లాలో వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు.

# రంగసాయిపేటలో తల్లిపాల వారోత్సవాలు



**వరంగల్, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని రంగసాయిపేటలో శుక్రవారం తల్లి పాల వారోత్సవాలు సందర్భంగా ఐసీడీఎస్ వరంగల్ అర్బన్ ప్రాజెక్టు ఖిలా వరంగల్ సెక్టార్ లోని శంబునిపేట్, రంగశాయి పేట్ అంగన్వాడి సెంటర్ లు శివశ్రీ హాస్పిటల్ కు వెళ్లి అక్కడ ఉన్న గర్భిణీ, బాలింతలకు తల్లి పాల ప్రాముఖ్యత ను గురించి బాలింతలకు పుట్టబోయే బిడ్డకు తల్లిపాలు శ్రేష్ఠమని తెలిపారు. వారికి పుట్టిన పసికందు నుండి సంవత్సరం లోపు పిల్లలకు తల్లిపాలే ఆహారంగా పిల్లలకు ఉపయోగం అని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కళ్యాణి, టీచర్లు వద్దిరాజు భవాని, గాయత్రి,స్వర్ణలత, అనసుర్య ఆయాలు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**వరంగల్, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని భద్రకాళి బండ్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం లయన్స్ క్లబ్ వెంకటేశ్వరరావు జన్మదిన సందర్భంగా బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ గాండ్ల సురేష్ డాక్టర్ మదన్మోహన్ డాక్టర్ వాహిని హాజరయ్యారు. డాక్టర్స్ మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణ దాత అని అన్నారు. రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారికి 25 ప్యాకెట్లు భద్రకాళి బండ్ వాకర్స్ వాళ్ళు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో దయ్యాల వీరేశం వంగరి సురేష్ మనోహర్ సాంబశివుడు దామోదర్ దశరథం సామల సురేష్ బిక్షపతి రవి రమేష్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ 25 ప్యాకెట్లు భద్రకాళి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**తూప్రాన్, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** పేదలకు అండగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సీఎం రిలీఫ్ ను ప్రవేశ పెట్టడం వలన పేదలకు అండగా నిలుస్తుందని బేడ బుడగ జంగాల మెదక్ జిల్లా అధ్యక్షుడు చింతల దశరథ 2వ వార్డ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు అన్నారు. సిఎంఆర్ఎఫ్ చెక్కులు కడమంచి పెంటయ్య కు 60, వేలు మరియు చింతల రామచంద్రంకు 55 వేల ఐదు వందల రిలీఫ్ ఫండ్ చెక్కును వారి చేతుల మీదుగా అందజేశారు. మాజీ ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలంగాణ రాష్ట్ర బెడ బుడగ జంగాల జేఏసీ వైస్ చైర్మన్ వరంగల్ 6వ వార్డ్ కార్పొరేటర్ చింతల యాదగిరి చొరవతో మంజూరైనట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో చింతల రాజమ్మ, కడమంచి అమ్మ, చింతల నరసింహులు, ఆనరాశి శివ, చింతల యాదగిరి లు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా పంట పొలాల కాలువలు

### సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



**ఖమ్మం, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** నాగార్జున సాగర్ కాలువలు సహా జిల్లాలోని మధ్యతరహా ప్రాజెక్టుల పంటల కాలువలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ డిమాండ్ చేశారు. పంట కాలువలు అస్తవ్యస్థంగా తయారయ్యాయని ఆయన తెలిపారు. కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతంలో ఈ ఏడాది వర్షాపాతం సానుకూలంగా ఉండడంతో ఖమ్మం జిల్లాలోని సాగునీటి ఎద్దడి ఉండకపోవచ్చునని కానీ ఆయకట్టు చివరి భూములకు నీరు అందాలంటే కాలువలు మరమ్మతులు చేయాలని ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ద్వారా ఖమ్మంజిల్లాలో 2.5 లక్షల ఎకరాలు సాగవుతుందని కానీ పలు చోట్ల మేజర్, మైనర్ కాలువలు పిచ్చిమొక్కలు పెరిగి నీటిపారుదల కష్టంగా మారిందని యంత్రాలు అందుబాటులో ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో వెంటనే మరమ్మతులు చేసేందుకు నిధులు కేటాయించాలన్నారు. గతేడాది నిరుపయోగంగా ఉండి సాగునీటిని అందించలేకపోయిన భక్తరామదాసు ప్రాజెక్టు ద్వారా వెంటనే నీటిని విడుదల చేయాలని పోటు ప్రసాద్ కోరారు. నీటి విడుదల తేదీని ప్రకటిస్తే భక్తరామదాసు ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో రైతులు సాగుకు సన్నద్ధమవుతారని ప్రసాద్ తెలిపారు. జిల్లాకు చెందిన మంత్రులు, అధికార యంత్రాంగం పంట కాలువలకు సంబంధించి మరమ్మతులకు తక్షణం నిధులు విడుదల చేసి సత్వరం పనులు జరిగేలా చూడాలని ఆయన కోరారు.

## సొంత ఖర్చులతో సమస్యలకు పరిష్కారం

### మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్



**అడ్డగూడూరు, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** సర్పంచి పదవి కాలం ముగిసిన కాని తన ఊరు మీద ఉన్న ప్రేమతో సొంత ఖర్చులతో గ్రామంలో పలు పనులకు మరమ్మత్తులు చేయించిన మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్. అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవి కాల్వ గ్రామం మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్ తన ఊరి ఆడబిడ్డలు రాబోయే బోనాలు బతుకమ్మ పండుగలకు ఇబ్బంది పడకూడదని గ్రామపంచాయతీ దగ్గర డబ్బులు లేకున్నా తన సొంత డబ్బులు లక్ష రూపాయలు ఖర్చుపెట్టి జెసిపి తో సహాయంతో రోడ్డు పక్కన పెరిగిన చెట్లను తొలగించి బాటలు కాలువలు దేవుని గుల్ల చుట్టూ ఇసుక పోసి చదును చేయించారు. మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్ చేసే పనులను గ్రామస్తులు అభినందించారు..

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

### ఎంపీడీవో శంకరయ్య



**అడ్డగూడూరు, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** అడ్డగూడూర్ అంగన్వాడి 1 వ సెంటర్లో ఎంపీడీవో శంకరయ్య ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో శంకరయ్య అంగన్వాడి సూపర్వైజర్ మధురమ్మ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృత హారం, తల్లిపాలకు ప్రత్యామ్నాయం ఏది లేదని, శిశు ఆరోగ్యంగా ఎదగడంలో తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని, అప్పుడే పుట్టిన బిడ్డలకు ముర్రుపాలు పట్టించాలన్నారు. తల్లిపాలు ఆరు నెల వరకు ఇవ్వాలన్నారు. ఆరు నెలల తర్వాత అదనపు ఆహారం మొదలు పెట్టాలని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ప్రేమలత, హెల్త్ సూపర్వైజర్ శారద, అంగన్వాడీ టీచర్లు రాములమ్మ, సోమనాగేశ్వరి, మల్లమ్మ, ఏఎన్ఎంలు ఆశలు తల్లులు బాలింతలు గర్భిణీలు పిల్లలు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బోనాల జాతర




**ఉప్పల్, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బోనాల పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బోనాల ఉత్సవాల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య అధికారి డాక్టర్ రఘునాథ్ స్వామి ముఖ్య అతిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ వైద్య అధికారి డాక్టర్ సరస్వతి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకళ, డాక్టర్ గీత, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ సౌందర్యలత, డాక్టర్ శోభన,డాక్టర్ వైశాలి, డాక్టర్ సంధ్య, హెల్త్ సూపర్వైజర్ భోగా ప్రకాష్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రావుల సుధాకర్, మల్లికార్జున్, సచ్ దేవ్ మంత్రి, సన్నీ, రాజు, భరత్, సంజయ్, అభిలాష్ తదితరులు.

*–యాదగిరిగుట్ట, ఆగస్ట్ 2 (నిఘా న్యూస్):*

# సమగ్ర జ్వర సర్వేలు నిర్వహించాలి





### ● వైద్య ఆరోగ్య అధికారుల సమావేశంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

**మేడ్చల్, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సిబ్బందికి ఆమె పలు సూచనలు ఆదేశాలు చేశారు. ప్రతి శుక్రవారం డ్రై డేను కచ్చితంగా పాటించి పారిశుధ్యం, పరిశుభ్రత పాటించాలన్నారు. సీజనల్ వ్యాధుల నివారణ దృష్ట్యా ఆరోగ్య సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించేందుకు సమగ్ర జ్వర సర్వేలు నిర్వహించాలి. లైన్ విభాగాలు సమన్వయంతో చురుకైన వ్యూహాల ద్వారా వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించడానికి చర్యలు తీసుకోవాలి అన్నారు. నివారణ చర్యలు అందుబాటులో ఉన్న ఆరోగ్య సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఆరోగ్య అవగాహన శిబిరాలు నిర్వహించాలి. వైద్య అధికారులు అందరు మెడికల్ స్టాక్‌లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసేలా చూసుకోవాలని ఆమె సూచనలు చేశారు. సమీక్షా సమావేశంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామి మాట్లాడుతూ రోగి భద్రతను నిర్ధారించడానికి అన్ని మందులు గడువు తేదీల కోసం ప్రతిరోజూ తనిఖీ చేయాలన్నారు. (నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్) నిర్వహణ కోసం మందులు 24/7 అందుబాటులో ఉండాలి. వచ్చే వారంలోగా ఖాళీగా ఉన్న ఆరు స్టాఫ్ నర్సుల పోస్టులను భర్తీ చేయనున్నామని చెప్పారు. డెంగ్యూ రిపోర్టులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి. ప్రస్తుత డెంగ్యూ పాజిటివిటీ రేటు జనాభా విభాగంలో 6.7 కేసులుగా ఉంది.ఒక్కో శిబిరంలో కనీసం 100 మంది రోగులకు పరీక్షలు నిర్వహించాలి. రెండు ఔట్ పేషెంట్ రిజిస్టర్లు, రెండు రెఫరల్ రిజిస్టర్లు నిర్వహించాలి. ఆరోగ్య శిబిరాలు గరిష్ట కవరేజీని నిర్ధారించడానికి అధిక ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో శిబిరాలు నిర్వహించాలి. కార్యకలాపాలు సజావుగా జరిగేలా చెక్కర్లను వీలైనంత త్వరగా నియమించాలి. ప్రతి ఏఎన్ఎం వారి నిర్దేశిత ప్రాంతాల్లో 50 ఇళ్ల సర్వే పూర్తి చేయాలి. ఈ క్రింది తేదీలలో క్యాన్సర్ అవగాహన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా డాక్టర్.టి.రఘునాథ్ స్వామి ప్రకటించారు. ఈ శిబిరాలను ఉపయోగించుకునేలా ప్రజలకు తెలియజేయాలని వైద్య అధికారులను ఆయన ఆదేశించారు. ఆగస్టు 6వ జవహర్‌నగర్ పీహెచ్‌సీలో ఆగస్టు 8 బాలానగర్ పీహెచ్‌సీలో ఆగస్టు 13న మల్కాజిగిరి పీహెచ్‌సీ, షాపూర్‌నగర్ పీహెచ్‌సీ లో శిబిరాలు ఏర్పాటు చేయాలి అన్నారు.

## కవాడుపల్లి పాఠశాలలో.. కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

**అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్ట్ 2 (నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధి కవాడుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం యూత్ ఫర్ సేవ వారు అందజేసిన సుమారు ఐదు లక్షల విలువ చేసే నాలుగు కంప్యూటర్లతో పాటు పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేశారు. అలాగే యూత్ ఫర్ సేవ వారి ఆధ్వర్యంలో సుమారు 70 మంది వాలంటీర్ లు పాఠశాలను శుభ్రం చేసి క్లాస్ రూమ్ గోడలపై సబ్జెక్ట్ కు సంబంధించిన బొమ్మలను వేశారు. ఈ కార్యక్రమానికి ఆర్జెడి సోమిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు ఇలాంటి సేవ చేయడం చాలా సంతోషకరమని యూత్ పరి సేవా వారిని అభినందించారు. యూత్ ఫర్ సేవా వారి సేవల వల్ల పాఠశాల చాలా అభివృద్ధి చెందిందని స్కూల్ హెడ్ మాస్టర్ దశరథ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నందు స్కూల్ ఉపాధ్యాయులు జయప్రకాష్ భువనేశ్వరి,




స్వర్ణలత దినేష్ శ్రీనివాస్ రాములయ్య వెంకటేశ్వర్లు వెంకటయ్య స్కూల్ ఏఎంసి కమిటీ సభ్యులతో పాటు యూత్ ఫర్ సేవా వాలంటీర్స్ సునీల్ కుమార్ రామేశ్వరరావు సునీల్ వంశీ కుమార్ యోగేశ్వరరావు పూజ తదితరులు పాల్గొన్నారు.

### జాబ్ క్యాలెండర్ విడుదలపై..

## కేయు విద్యార్థి నిరుద్యోగుల సంబరాలు

**పాలకుర్తి, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** కాకతీయ యూనివర్సిటీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో జాబ్ క్యాలెండర్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో కేయూ మొదటి గేటు వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పుష్పాభిషేకం, పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ మేడారపు సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం నేడు శాసనసభలో జాబ్ క్యాలెండర్ ను ప్రకటించిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలైనా గత ప్రభుత్వం ఏనాడు నిరుద్యోగుల పక్షాన



నిలువలేదని, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం 30 వేల ఉద్యోగ నియామకాలు, సకాలంలో డీఎస్సీ నిర్వహణ, గ్రూప్ 2 వాయిదా, జాబ్ క్యాలెండర్ వంటి నిర్ణయాలు తీసుకుంటూ విద్యార్థి నిరుద్యోగుల పక్షపాతిగా ఉన్నారని వారికి విద్యార్థి లోకం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని అన్నారు, గత ప్రభుత్వాల హయంలో విద్యార్థి,నిరుద్యోగులు ఏ ఉద్యోగ నియామకాలు ఎప్పుడు వెలువడతాయో అర్థం కాని అయోమయంలో ఉండేవారని ప్రస్తుతం జాబ్ క్యాలెండర్ ద్వారా వారు ప్రిపేర్ అయ్యే పరీక్ష తేదీ ప్రకటన ద్వారా ప్రక్క ప్రణాళికతో చదివి, విజయం సాధిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి నరేష్, అభిరామ్ రమేష్, రమేష్ చంద్ర, సురేష్, రాజశేఖర్, అశోక్, పుష్పలీల, మొగిలి, రమ, నాగరాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో 50 పడకల ఆసుపత్రిని ప్రారంభించాలి

### కస్తూరిబా విద్యాసంస్థలు సందర్శించిన గిరిజన సంఘం నేతలు

**కారేపల్లి, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** మండలంలో ఉన్న ప్రజలకు వైద్యం అందుబాటు కోసం ప్రభుత్వం వెంటనే కారేపల్లిలో 50 పడగల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, మండల అధ్యక్షులు అజ్మీర శోభన్ నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శుక్రవారం గిరిజన సంఘం మండల విస్తృతస్థాయి సమావేశం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్ నాయక అధ్యక్షతన కారేపల్లి లో జరిగింది. సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్ర మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం కారేపల్లి ఏజెన్సీ మండల సమస్యల పరిష్కారానికి తగిన స్థాయిలో నిధులు కేటాయించి పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు, ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. సెలవు దినంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. మండలంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికారులు చొర చూపాలని డిమాండ్ చేశారు. కస్తూరిబా స్కూలును సందర్శించిన భూక్యా వీరభద్రం మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా పాఠశాలను తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం మండల నాయకులతో కలిసి సందర్శించారు. పాఠశాలలో తగిన స్థాయిలో సిబ్బంది లేక పోవడంతో చివరి ఇబ్బందులకు



గురవుతున్నామని, విద్యార్థుల సంఖ్య మూడు వందలు చేరిందని, వంట పరిశుభ్రత, సిబ్బంది లేక ఇబ్బంది అవుతుందని, విద్యార్థులు తమ దృష్టికి తీసుకొచ్చినట్లు వారు తెలిపారు. 300 మంది విద్యార్థులకు తగిన స్థాయిలో మరుగుదొడ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, మంజూరైన మరుగుదొడ్లను వెంటనే నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. అత్యధికంగా గిరిజన బాలికలు ఉన్న కస్తూరి పాఠశాల సమస్యలు పరిష్కరించకపోతే గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని భూక్యా వీరభద్రం ప్రభుత్వానికి సంబంధించిన అధికారులకు హెచ్చరించారు. గుర్తించిన సమస్యలపై క్రైస్తవ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని భూక్యా వీరభద్రం విద్యార్థులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు అజ్మీర శోభన్ నాయక్, గుగులోత్ శ్రీనివాస్ నాయక్, ముఖ్య భద్రం అజ్మీర చిన్న గన్యా, చందర్, నాగ, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆటో డ్రైవర్లతో డిసీ సమావేశం

**అంబర్ పేట్, ఆగస్ట్ 2 (నిఘా న్యూస్):** స్వచ్ఛ్ ఆటోల డ్రైవర్లు తమకు సూచించిన సమయాల్లో బస్తీలు కాలనీలకు వెళ్లి చెత్తను సేకరించాలని జిహెచ్ఎంసి అంబర్ పేట్ సర్కిల్ 16 డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్ అన్నారు. శుక్రవారం బాగ్ అంబర్ పేట్ బతుకమ్మకుంటలో స్వచ్ ఆటోడ్రైవర్లతో డిసి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలతలు సమావేశమై వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిసి మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 7 గంటల లోపు స్వచ్ఛ్ ఆటో డ్రైవర్లు తమకు కేటాయించిన బస్తీలు కాలనీలకు వెళ్లి స్కాన్ చేసి తమ హాజరు వేసి విధుల్లో పాల్గొనాలని సూచించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని కోరారు. కొంతమంది స్వచ్ ఆటో డ్రైవర్లు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 7 గంటల లోపు వారం రోజులపాటు స్కాన్ చేయని ఆటో డ్రైవర్లకు



సంబంధించిన స్వచ్ఛ్ ఆటో లను ఇతరులకు బదిలీ చేయబడుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఎఫ్ఏలు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు



**పెబ్బేరు, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని కొత్త సూగురు గ్రామంలోని ఓ ఇంట్లో దొంగతనం జరిగింది. ఈ కేసును పోలీసులు ఛాలెంజ్‌గా తీసుకుని ఒక్కరోజులోనే దొంగను అరెస్ట్ చేసి బంగారు వస్తువులను రికవరీ చేశారు. ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తన ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు బీరువాలో ఉన్న బంగారు, వెండి వస్తువులను దొంగలించారని తుంగతుర్తి మండల కేంద్రంలోని కొత్త సూగురు గ్రామానికి చెందిన పరమేష్ ఫిర్యాదు చేశాడు.ఎస్పీ ఆదేశాల మేరకు క్లూస్‌టీమ్‌ను రంగంలోకి దింపి చుట్టు పక్కల ఇళ్లలో విచారించగా దొంగతనం చేసిన అనుమానితుడిని అదే గ్రామానికి చెందిన చుక్క సురేష్ గా గుర్తించి ఇంటి వద్ద శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేశారు అతడిని విచారించగా ఇంట్లో దొంగలించిన రెండున్నర తులాల బంగారు,మూడు మాసాల మాటిలు, తులంనర బంగారు చిన్న ఉంగరాలు, మూడు తులాల వెండి మొలతాడు దొంగతనం చేసినట్టు ఒప్పుకోవడం జరిగింది,అట్టి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి కేసును ఒక్కరోజులోనే ఛేదించినందుకు జిల్లా ఎస్పీ పెబ్బేరు పోలీస్ సిబ్బందిని అభినందించినట్లు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

## సచివాలయం ముందు ఒకే ఒక్కడి నిరసన

### అనాథల సమస్యలను పరిష్కరించాలి

### సచివాలయం వద్ద అనాథల అధ్యక్షుడు వెంకటయ్య




**హైదరాబాద్, ఆగస్ట్ 2 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో అనాథలకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సంబంధించిన పెండింగ్ ఫైల్స్ తోపాటు కొత్తగా డిమాండ్లని ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే నెరవేర్చాలని తెలంగాణ అనాధ హక్కుల సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బొక్క వెంకటయ్య శుక్రవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అనాథల హక్కులకు, వారి ప్రాణాలకు, వారి వంశపరంగా వచ్చిన, వారి సమస్యలపైన తాను దాదాపు 2000 సంవత్సరం నుండి శాంతి యుతంగా ఉద్యమాలు చేసి అనేక జీవోలను ప్రభుత్వం ద్వారా తీయించి వారికి రక్షణ కల్పిస్తున్నానన్నారు.

## చరిత్రలో నిలువనున్న మందకృష్ణ పోరాటం

### విహెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలిమండ్ల గోవర్ధన్




**అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్ట్ 2 (నిఘా న్యూస్):** ఏబిసిడి వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు చాలా సంతోషకరమని విహెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలిమండ్ల గోవర్ధన్ అన్నారు. ధర్మాన్ని నమ్ముకున్న మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి ఈరోజు విజయం సాధించారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉప కులాలకు మందకృష్ణ మాదిగ ఒక ఆదర్శమని వర్గీకరణ సాధనలో ఎన్నో అవమానాలు అడ్డంకులు ఆటుపోట్లు ఎదుర్కొని 30 ఏళ్లు వర్గీకరణ సాధనలో తన జీవితాన్ని త్యాగం చేసిన త్యాగమూర్తి మందకృష్ణ మాదిగ అని అన్నారు. వర్గీకరణ ఏర్పాటు కోసం సుప్రీంకోర్టులో ధర్మాసనానికి మరియు మనకు వెన్నంటి ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మందకృష్ణ మాదిగకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఇలాంటి ఉద్యమకారుడు మనదేశంలో పుట్టడం మనకు చాలా గర్వకారణం అని సంతోషం వ్యక్తం చేస్తూ మందకృష్ణ మాదిగ కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు.

## చర్చి కాలనీలో తల్లిపాల వారోత్సవాలు



**రామంతాపూర్, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం రామంతపూర్ లోని చర్చి కాలనీ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అంగన్వాడి సూపర్వైజర్ కవిత ఆధ్వర్యంలో బాలింతలకు తల్లులకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. బిడ్డ జన్మించిన గంటలోపు తల్లిపాలు ఇవ్వాలని, ఆరు నెలల వరకు అనుబంధ పోషకాహారం లేకుండా తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. ఆరు నెలల నుండి రెండు సంవత్సరంల వరకు తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారాలను అందించాలని అన్నారు. తల్లిపాలతో పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని, బాలింతలు తల్లులు కూడా తల్లులు పోషకాహారాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస్ శ్రీనివాస్ ప్రతినిధులు స్లేవీ లూర్దు విక్టోరియా రాణి, ఆర్పీలు మరియమ్మ, బాల, అంగన్వాడి టీచర్లు కృష్ణప్రియ, శుక్ల, ఆశ కార్యకర్తలు సుప్రియ, మాధవి, ఉమారాణి తోపాటు బాలింతలు తలలు పాల్గొన్నారు.



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అర్బన్ మలేరియా పథకంలో భాగంగా నల్లకుంట డివిజన్ లోని తిలక్ నగర్ లో శుక్రవారం దోమల నివారణ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ అమృత, మలేరియా డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

*-నల్లకుంట, ఆగస్ట్ 2(నిఘా న్యూస్):*

## కృష్ణానదిలో గుర్తు తెలియని శవం



**పెబ్బేరు, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలం తిప్పాయిపల్లి గ్రామ శివారులోని కృష్ణానదిలో శుక్రవారం గుర్తు తెలియని శవం లభ్యమైనట్లు పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఇట్టి విషయమై గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించగా,వనపర్తి ఏరియాస్పత్రి మార్చురీకి శవాన్ని తరలించినట్లు తెలిపారు. మృతుడికి దాదాపుగా 50 నుండి 60 సంవత్సరాల వయసు ఉండొచ్చని తెలిపారు. శవాన్ని పోస్టు మార్టం కోసం వనపర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఎవరైనా గుర్తుపడితే 8712670624కు ఫోన్ చేయాలని పేర్కొన్నారు.ఇట్టి విషయంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

## నెరవేరిన దశాబ్దాల కళ



**బాలాపూర్, ఆగస్టు 2, (నిఘా న్యూస్):** షెడ్యూల్ కులాల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో బాలాపూర్ ఎక్స్ రోడ్, బాలాపూర్ గ్రామంలో రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచాలు పేల్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల పోరాటం ఫలితంగా ఈకల నెరవేరేదని అన్నారు. దళితులందరికీ ఈ రోజు ఒక పండుగ రోజు అని అన్నారు. ఉద్యమ నాయకులు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## జైస్వాల్ గార్డెన్ లో ఫ్రైడ డ్రైడేపై అవగాహన




**గోల్నాక, ఆగస్ట్ 2 (నిఘా న్యూస్):** గోల్నాక డివిజన్ లోని జైస్వాల్ గార్డెన్ కాలనీలో దోమల నివారణ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కమ్యూనిటీ హాల్లో జస్వాల్ గార్డెన్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అంబర్ పేట్ సర్కిల్ అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం దోమలు అధికంగా అభివృద్ధి చెందుతాయని, దోమ కాటు వలన ప్రజలు మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా, టైఫాయిడ్ తదితర వ్యాధుల బారిన పడతారన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా, తగు జాగ్రత్తలను పాటించడం ద్వారా దోమలను నివారించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజిస్ట్ ఏఈ అంబిక, సూపర్వైజర్ వెంకటయ్య, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ రామాగౌడ్,శ్రీ మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ జి. ప్రసన్నాంజనేయులు, ప్రధాన క్యాదర్శి బి. మధుసూదనాచారి, ప్రతి నిధులు ఎం, అనిల్ చారి, కడారిగోపాల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మొవ్వ మండలం ఎంపీడీవో ఆఫీసులో వి.వి.భాస్కర్ రావు పదవీ-విరమణ కార్యక్రమంలో పాల్గొన్న పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా వారితోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

*-పామర్రు, ఆగస్టు 2 (నిఘా న్యూస్):*

# విద్యార్థులకు యూనిఫామ్ అందజేత

**శ్రీ కాళహస్తి, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం, పాపానాయుడు లోని శుక్రవారం జెడ్.పి.హై స్కూల్ లో అంబేద్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబేద్కర్ స్టార్ కృష్ణ అధ్యక్షతన పేద విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు, యూనిఫాం దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్.సీ.వీ.నాయుడు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎస్.సీ.వి.నాయుడు మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రమశిక్షణతో మెలిగి సిద్ధి బుద్ధి సంపాదించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆశీర్వదించారు. గత 37 సంవత్సరాలుగా పేద విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు యూనిఫాం దుస్తులు పంపిణీ చేయడం అంబేద్కర్ స్టార్ కృష్ణ సేవానిరతికి నిదర్శనమని, భవిష్యత్తులో మరెన్నో సేవాకార్యక్రమాలు చేయాలని చేయాలని ఆకాంక్షించారు. సభాధ్యకులు స్టార్ కృష్ణ మాట్లాడుతూ " ఆ పూటకు ఆకలి తీర్చే అన్నదానం కంటే, అన్ని పూటలా ఆకలి తీర్చడమే కాకుండా సమాజంలో గౌరవప్రదంగా జీవించడానికి వజ్రాయుధం లా సహాయ పడే విద్యా దానమే గొప్పది" అని భావించి గత 37 సంవత్సరాలుగా ఇలాంటి సేవాకార్యక్రమాలు చేస్తున్నానని తెలిపారు. పుస్తకం లేకుండా చదువు ఆగకూడదనేది తన సిద్ధాంతాలలో ఒకటని స్టార్ కృష్ణ అన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించి ఇటు తల్లిదండ్రులకు అటు సమాజానికి మేలు చేయాలని స్టార్ కృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలాజీ నాయుడు, మోహన్ నాయుడు, జడ్పీటిసి డాక్టర్ తిరుమలయ్య, డాక్టర్ జనార్ధన్, సర్పంచ్ లలితా



కరుణాకర్, గాలి సుధాకర్, జీ.బి.ఎస్. గాలి రవి, పిల్లపాలెం వాసుదేవులు, మాజీ సర్పంచ్ హీమాక్షి తదితరులు సందేశాలను విద్యార్థులకు అందించారు. అంబేద్కర్ స్టార్ కృష్ణ సేవలకు గాను అంబేద్కర్ సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. అనంతరం అతిధుల చేతులమీదుగా విద్యార్థులకు నోటు పుస్తకాలు యూనిఫాం దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సుందర బాబు, మంజు, సుధాకర్ రెడ్డి, కాకి వెంకటేష్, సుబ్బారావు, చలపతి, రాజా గురవమ్మ మరియు పెద్ద సంఖ్యలో నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# పవర్ ప్లాంట్ కాలుష్యం నుండి కాపాడండి



## మబ్బువాళ్ల పేట గ్రామస్తుల ఫిర్యాదు

**పలమనేరు, అగస్ట్ 2 (నిఘా న్యూస్):** గంగవరం మండలం కూర్నిపల్లి వద్ద ఉన్న పవర్ ప్లాంట్ కాలుష్యం నుండి కాపాడాలని గంగవరం మండలం మబ్బు వాళ్ల పేట గ్రామస్తులు శుక్రవారం పలమనేరు శాసనసభ్యులు నూతన కాల్వ అమర్నాథ్ రెడ్డి ని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పవర్ ప్లాంట్ నుండి బూడిద, పొగ రూపంలో దూళి ప్రవహించి నివసిస్తున్న ఇళ్లను కప్పేస్తున్నదని దానివలన దాని వలన ప్రతి ఒక్కరికి కళ్ళు మంటలతో పాటు నీరు కలుషితం కావడంతో అనేకమందికి విరోచనాలు కూడా అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పైన శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి స్పందిస్తూ పవర్ ప్లాంట్ నిర్వాహకులకు ఫోన్ ద్వారా మాట్లాడి కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చుట్టుపక్కల గ్రామస్తులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా ఏర్పాట్లు చేయాలని అంతవరకు పరిశ్రమ నిర్వహణ ఆపాలని సూచించారు. ఎమ్మెల్యే చెప్పిన మాటలను పరిగణలోకి తీసుకున్న పరిశ్రమ నిర్వాహకులు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వెంటనే నివారణ చర్యలు చేపడతామని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్నేహానికి స్వర్ణోత్సవం..

# ఎస్.వి.వైద్య కళాశాల పూర్వ వైద్య విద్యార్థుల కలయిక



**తిరుపతి, అగస్ట్ 2 (నిఘా న్యూస్):** శుక్రవారం స్నేహానికి స్వర్ణోత్సవం అన్నట్టు 1974వ బ్యాచ్ సంబంధించిన పూర్వ వైద్య విద్యార్థుల అపూర్వ కలయిక (1973-1974) దేశ విదేశాలు ఎక్కడెక్కడో స్థిరపడి, వైద్యరంగంలో ఎన్నో మార్పులు చూసిన, పూర్వ వైద్య విద్యార్థులు సమ్మేళనా. ఎస్వీ వైద్య కళాశాల అదునకు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ పి ఏ చంద్రశేఖరన్ ను కలిసినారు. వారు చదువుకున్న వైద్య కళాశాలను, సందర్శించి వారి మరపురాని రోజులను గుర్తు చేసుకొని, బాజా,భజంత్రీలతో, వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి నందు వారు చదువుకున్న పని చేసిన రోజులను గుర్తుచేసుకొని, సంబరాల్లో ముని. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో, వారి బ్యాచ్ సంబంధించిన వారందరినీ ఈరోజు కళాశాలకు తీసుకొని రావడం జరిగినది. వీరు సుమారు రూపాయలు 15 లక్షలు ఖర్చుతో ఫ్యాకల్టీ క్లబ్ ను రెన్యుయేట్ చేసి ఎస్ వి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కు అందించడం జరిగినది. రాబోవు రోజుల్లో కళాశాలకు మెరుగైన డిజిటల్ లైబ్రరీని సమకూర్చడానికి నోబెల్ ఆసుపత్రి అధినేత డాక్టర్ కె రవీంద్రనాథ్, తన వంతు సహాయము అందిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ వైద్య విద్యార్థులు, డాక్టర్ కిరీటి, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సునీత, డాక్టర్ సత్యనారాయణ మూర్తి, మరియు ఎస్వీ వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.

# మాదిగ సంక్షేమ సంఘం సంబరాలు

**ముస్తాబాద్, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** ఎస్సీ ఎస్టీ వర్గీకరణ బిల్లుకు సుప్రీంకోర్టు ఆమోద ముద్ర వేయడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో మాదిగ సంక్షేమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో డప్పుల చప్పులతో ఊరేగింపు నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి హర్షం వ్యక్తంచేశారు.ఎస్సీ వర్గీకరణకు 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేసి ఎన్నో అవమానాలను తట్టుకొని వర్గీకరణ కోసం బాటలు వేసిన ముంద కృష్ణ మాదిగ కృషి పట్టుదలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ను స్థాపించి మాదిగలకు ఉపకులాల హక్కులకై ఎన్నో పోరాటాలు చేసిన ఉద్యమనాయకుడు ప్రభుత్వ పథకాలు,



ఉద్యోగాలు అన్ని వర్గాల ప్రజలకు దక్కాలని మందకృష్ణ పోరాటాన్ని గుర్తించిన ప్రధాని నరేంద్ర మోడీ వర్గీకరణకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వం పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ, 108 సేవలను అందించడానికి మందకృష్ణ మాదిగనే కారణమని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి శాసనసభలో తెలిపారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రగుట్ల రాజు, కోశాధికారి కేసుగాని బాలెల్లయ్య, పర్శరాములు,శ్రీనివాస్, దుర్గయ్య హరిబాబు,బొల్లె హరిబాబు, రమేష్, రాజనర్సయ్య, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**మేడిపల్లి, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** నిర్వహణ పనులు చెట్ల కొమ్మలను కత్తిరించడం కోసం 33/11 కేవీ ప్రతాప్ సింగారం సబ్ స్టేషన్ నుండి వెలువడే 11 కేవీ కాచవాని సింగారం ఫీడర్ కారణంగా ఉదయం 11:00 గంటల నుండి 11:30 గంటల వరకు పూర్తిగా షట్డౌన్ ఉంటుంది. కింది ఫీడర్లు ప్రభావిత ప్రాంతాలు ముత్తువెల్గూడ, హిల్స్ వ్యూ, కాలనీ, డ్రీమ్ హోమ్స్ కాలనీ, శ్రీదా హోమ్స్, దేవిశ్రీ హోమ్స్, మహేశ్వరి కాలనీ, కాచవాని సింగారం,ఆర్టిసి కాలనీ,బృందావన్ కాలనీ, క్రాంతి దీప కాలనీ. 11కెవి పర్వతపూర్ ఫీడర్ కారణంగా శనివారం ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు విద్యుత్ పూర్తిగా ఆపివేయపడుతుంది ప్రభావిత ప్రాంతాలు ఐఐసిటి కాలనీ, స్వాంజిల్లా, లక్ష్మీ నగర్ కాలనీ, చర్చి కాలనీకి ఎదురుగా, చౌరస్తా బార్, గులాం అలీ గూడ మొదలగు కాలనీలలో విద్యుత్ కి అంతరాయం ఉంటుందని ఆర్. సత్యనారాయణ రెడ్డి (ఏ ఈ) పీర్జాదిగూడ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం



**పాలకుర్తి, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై గురువారం సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇవ్వడం పట్ల తెలంగాణ గౌడ జన హక్కులపోరాట సమితి రాష్ట్రప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లుగౌడ్ హర్షం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పుతో ప్రభుత్వ ఉద్యోగ విద్యా రంగాలలో రిజర్వేషన్ల పలాలు అందరి కులాలకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నాం ఎస్సీ కులాలను ఏబిసిడిలుగా వర్గీకరించి విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్స్ కల్పించాలని కోరుతూ మాదిగలు మూడు దశాబ్దాల పాటు వివిధ రకాలుగా పోరాడి విజయం సాధించారు. ఈ స్పూర్తితో బీసీలకు రాజకీయ రిజర్వేషన్ల వాట కోసం పోరాటం మరింత ఉధృతం చేస్తాం. ఎవరు ఎంత ఉంటే వారికి అంత వాటా అనే సామాజిక న్యాయ సూత్రం ప్రజల్లోకి తీసుకెళ్తాంమాదిగ దండోరా ఉద్యమం మాకు స్ఫూర్తి ఆదర్శం కావాలి అన్నారు.

## లిటిల్ ఫ్లవర్ లో చిన్నారిపై లైంగిక దాడి

### రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి



**ఉప్పల్, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో మహిళలపై వరుసగా అత్యాచారాలు జరుగుతున్నా తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చలనం రావట్లేదని బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి మండిపడ్డారు. నిన్న జరిగిన ఉప్పల్ లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న మైనర్ అబ్బాయి అదే స్కూల్ లో 2 వ తరగతి చదువుతున్న బాలిక పై లైంగిక దాడి చేసాడు. స్కూల్ యాజమాన్యం ఏమి పట్టించుకోవడమే కాకుండా ఈ సంఘటనను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని మహిళా మోర్చా నేతలు స్కూల్ ముందు నిరసనకు దిగారు. రాష్ట్రంలోని స్కూల్స్ లో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశంపై అవగాహన కాని స్టూడెంట్ కౌన్సిలింగ్ సెషన్స్, పేరెంట్స్ కమిటీ ఏవి లేవని లైఫ్ స్కిల్స్, సెల్ఫ్ డిఫెన్స్ అండ్ పర్సనాలిటీ డెవలప్మెంట్ కింద 2014 బడ్జెట్ లో ప్రతి విద్యార్థికి నెలకు 50 రూపాయలచొప్పున మోడీ కేటాయించినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికి అమలు చేయడం లేదని శిల్పారెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఆపే ప్రయత్నం చేయాలనీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లేనియెడల తెలంగాణ బీజేపీ మహిళా మోర్చా తరుపున ఉధృతంగా పోరాటాలు చేపడతామని హెచ్చరించారు.

## బస్సు ఢీకొని వృద్ధుడి మృతి



**ఉప్పల్, ఆగస్టు 2(నిఘా న్యూస్):** ఆర్టీసీ బస్ ఢీకొని వృద్ధుడు మృతిచెందిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గద్వాల జిల్లాకు చెందిన కుర్వ రాములు (80) ఉప్పల్ కల్యాణ పురి లో నివాసం ఉంటున్నాడు. ఇతనికి ఇద్దరు కుమారులు, నలుగురు కూతుర్లు, తన సొంత ఊరికి వెళ్లి నిన్న రైలులో కాచిగూడ రైల్వే స్టేషన్ కు చేరుకున్నాడు. అక్కడి నుంచి బస్ లో ఉప్పల్ రింగ్ రోడ్డుకి చేరుకున్నాడు. గురువారం మధ్యాహ్నం రోడ్డు దాటుతుండగా చెంగిచర్ల డిపోకు చెందిన బస్సు ఢీ కొట్టడంతో కింద పడిపోయాడు. బస్ ముందు టైరు కాలు మీద నుంచి పోవడంతో కాలు నుజ్జు నుజ్జు అయింది. అక్కడ ఉన్న స్థానికులు 108 కి ఫోన్ చేయగానే అంబులెన్సు లో వైద్యం కోసం గాంధీ హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి వృద్దుడు మృతి చెందాడు. తన కుమారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## క్రికెట్ స్టేడియంను అందుబాటులోకి తీసుకురండి

### ఇండోర్ స్టేడియంలో అన్ని వసతులు కల్పించండి



**తిరుపతి, అగస్ట్ 2 (నిఘా న్యూస్):** నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గొల్లవానిగుంట వద్ద ఏర్పాటు చేస్తున్న క్రికెట్ స్టేడియంలో అన్ని పనులు పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోనికి తీసుకురావాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని నాలుగు ప్రాంతాల్లో పునః ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్న అన్నా క్యాంటీన్లలో జరుగుతున్న పనులను శుక్రవారం ఇంజినీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. అలాగే కచ్చపి ఆడిటోరియం, ఇండోర్ స్టేడియం, గొల్లవాని గుంట వద్ద ఏర్పాటు చేస్తున్న క్రికెట్ స్టేడియం నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ క్రీడాకారులకు అనుగుణంగా క్రికెట్ స్టేడియం లోనూ, ఇండోర్ స్టేడియం లో వసతులు కల్పించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కచ్చపి ఆడిటోరియం ను పరిశీలించి కళాకారులు తమ ప్రదర్శనలు ఇచ్చేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. అందరికీ అందుబాటులో ఉండేలా ధరలు నిర్ణయించి, నిర్వహణ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో నాలుగు చోట్ల ఏర్పాటు చేస్తున్న అన్నా క్యాంటీన్లు లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన నాల్గవ తేదీ సాయంత్రానికి అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ మోహన్, స్మార్ట్ సిటి జనరల్ మేనేజర్ చంద్రమౌళి, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామి రెడ్డి, డి.ఈ.లు మహేష్, శ్రావణి, రాజు, ఏఈకాం ప్రతినిధి బాలాజీ, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, తదితరులు ఉన్నారు.

## గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు తప్పవు



**కంగ్టి, ఆగష్టు 2 (నిఘా న్యూస్):** పంట చేన్లలో గంజయి సాగు చేస్తే జైలుకు పంపిస్తామని కంగ్టి సీ ఐ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు, గురువారం సిర్గాపూర్ మండలంలోని విద్యా, మున్నా,చెందర్ తండాలోని శివారులో వ్యవసాయ క్షేత్రం సందర్శించి గంజాయి పట్ల ఆకస్మిక తనిఖీ నిర్వహించారు, ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గంజాయి సాగు చెయ్యడం, అమ్మడం చట్టరీత్యా నేరమని గంజాయి సాగు చేసినవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, ఒకవేళ ఎవరైనా ఆలా గంజాయి సాగు చేసినట్లయితే వారికీ ఉన్న సంక్షేమ పథకాలు కూడా రద్దు చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో సిర్గాపూర్ యస్ఐ వెంకటరెడ్డి, ఏయస్ఐ రవీందర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ లో.. చిన్నారితో సీనియర్ విద్యార్థి అసభ్య ప్రవర్తన

- పాఠశాల ముందు యూత్ కాంగ్రెస్, బిజెపిల ధర్నా రాస్తారోకో
- పాఠశాల వద్ద భారీ బందోబస్తు,కేసు నమోదు చేసిన పోలీసులు




**ఉప్పల్, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** రెండవ తరగతి చదువుతున్న చిన్నారి పై సీనియర్ క్లాస్ విద్యార్థి అసభ్యంగా ప్రవర్తించిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకొని ఆందోళన చెందిన తల్లిదండ్రులు పాఠశాల యజమాన్యానికి ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి వచ్చిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఉప్పల్ లోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న చిన్నారి పై తరగతి గదిలోనే 9వ తరగతి వి తరగతి చదువుతున్న విద్యార్థి తరగతి గదిలోనే అసభ్యంగా ప్రవర్తించారు. క్లాస్ టీచర్ గైరాజర్ కావడంతో ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు తెలిసింది. చిన్నారితో వికృత చేష్టలకు పాల్పడ్డ విద్యార్థి పై చిన్నారి తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి ఫిర్యాదు చేశారు. పాఠశాలకు విద్యార్థుల తల్లిదండ్రులు చేరుకుని నిరసన చేపట్టారు. మల్కాజ్గిరి ఏసీపీ చక్రపాణి విద్యార్థిని తల్లిదండ్రులతో విచారణ జరుపుతున్న సమయంలోనే కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రిన్సిపాల్ తో మాట్లాడాలని ఒక దశలో పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పాప తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు ఇచ్చేందుకు ముందుకు రాకపోవడంతో పోలీసులు అయోమయానికి లోనయ్యారు. మా పిల్లలకు రక్షణ లేదని, ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఇదే సమయంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున స్కూల్ ముందు ధర్నాకు దిగారు. పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బిజెపి ఆందోళనకు చేస్తూనే ఒక దశలో రాస్తారోకో నిర్వహించింది. ఆందోళనకు దిగిన బిజెపి నేతలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ విషయం తెలియగానే పాప తల్లిదండ్రులను అబ్బాయి తల్లిదండ్రులను పిలిపించి మాట్లాడామని లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపల్ జోసెఫ్ తెలిపారు. ఇరుగురు తల్లిదండ్రులు చర్చించుకుని పాఠశాల నుంచి వెళ్లిపోయారు. విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన విద్యార్థికి టిసి ఇచ్చి స్కూల్ నుంచి పంపేసినట్లు చెప్పారు. పాఠశాల ముందు భారీగా పోలీసులు మోహరించారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## స్వచ్ఛధనం పచ్చదనం మన లక్ష్యం కావాలి



**మేడ్చల్, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీలో ఈ నెల 5 వ తేది నుండి 9 వ తేది వరకు "స్వచ్ఛ ధనం పచ్చ ధనం " కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి.నాగి రెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా చైర్ పర్సన్ మర్రి దీపిక నరసింహ రెడ్డి అధ్యక్షతన,వైస్ చైర్మెన్ చీర్ల రమేష్, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ మెంబర్లు, మెప్మా ఆర్పీ లు, వర్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ అధికారులతో "స్వచ్ఛ ధనం-పచ్చ ధనం" కార్యక్రమ నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై సమావేశాన్ని నిర్వహించడమైనదని అన్నారు. ఈ సమావేశంలో చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "స్వచ్ఛ ధనం-పచ్చ ధనం " కార్యక్రమం ఈ నెల 5 వ తేది నుండి 9 వ తేది వరకు ఐదు రోజుల పాటు జరగనుందని ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకులు, ఎస్ హెచ్ జి లు, యూత్, వార్డు సభ్యులతో సమావేశం, ర్యాలీ నిర్వహించి వీది కుక్కల బెడద పై ఈఐసి క్యాంపైన్ నిర్వహించడంతో పాటు "స్వచ్ఛ ధనం పచ్చ ధనం " లో చేపట్టవలసిన కార్యక్రమాల పై చర్చించాలని తెలిపారు. గృహాలలో పారిశుద్ధ్యం, పాఠశాలలు, ప్రభుత్వ సంస్థలు, అంగన్వాడీలు,బస్ స్టాప్ లు మొదలైన వాటిని శుభ్ర పరచడం, వ్యక్తి గత పరిశుభ్రత పాటించడం పై అవగాహణ, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే ధూష్పరిమానాల పై ప్రసంగాలు, వ్యాస రచన పోటీలు నిర్వహించడం,గోడ పత్రికలు ఏర్పాటు చేయడం, తాగు నీటి వనరులను శుభ్ర పరచడం, వెట్ మిక్స్ తో గుంతలు పూడ్చి, నిలిచి పోయిన నీటిని బయటికి పంపడం, ధోమల వృద్ధిని నిరోధించడానికి తగినంత సంఖ్యలో ఆయిల్ బాల్స్ నిల్వ నీటిలో వేయడం, యాంటీ లార్వ రసాయనాలు పిచికారి చేయడం, మనుషుల పై దాడి చేసే అవకాశం వున్న క్రూరమైన కుక్కలను గుర్తించి ఏ బి సి లో పశు సంవర్ధక అధికారుల ద్వారా వీధి కుక్కలకు టీకాలు వేయించుటకు చర్యలు తీసుకోవడం, రోడ్డు పక్కన ఉన్న పిచ్చి చెట్లు, కొమ్మలను తొలగించడం, పట్టణంలోని అన్నీ వార్డులలో మొక్కలు నాటడం, హోమ్ స్టీడ్ ప్లాంటేషన్ క్రింద ప్రతి ఒక్కరికీ 6 మొక్కలు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్య సంరక్ష ణే లక్ష్యం

### జిల్లా ఉపవైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్



**తాండూరు, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** మానసికంగా, శారీరకంగా అంగవైకల్యంగా, బలహీనంగా, దీర్ఘకాలికంగా అనారోగ్య సమస్యలతో ఉన్న పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గుర్తించి, వారికి పోషక విలువలు కలిగిన ఆహారం అందిస్తూ, నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, అదేవిధంగా కంటికి రెప్పల కాపాడడం, ఆ చిన్నారుల ఆరోగ్య సంరక్షణే లక్ష్యం అని జిల్లా ఉపవైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ ఆదేశానుసారం తనతోపాటు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బుచ్చిబాబు తాండూరు పట్టణ కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రానికి పర్యటించడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దరిమీది రవిశంకర్ తో, ఆర్ ఎం ఓ డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డితో కలిసి జిల్లా మాతా శిశు ఆరోగ్య కేంద్రానికి అనుసంధానంగా ఉన్న పోషకాహార పునరావాస కేంద్రాన్ని, అక్షయ పిల్లల ఆరోగ్య పునరుజ్జీవం కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని తెలిపారు. దీర్ఘకాలికంగా అనారోగ్యంతో ఉన్న చిన్నారులకు, ఎదుగుదలలో లోపం ఉన్న చిన్నారులకు, బలహీనంగా ఉన్న చిన్నారులకు వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయని, చిన్నారుల ఆరోగ్య సంరక్షణ ఏ విధంగా కొనసాగుతుందని పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. దీర్ఘకాలికంగా అనారోగ్యంతో ఉన్న చిన్నారులకు ఇంకా నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు, వారి ఆరోగ్య సంరక్షణ ఇంకా మెరుగుపడేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. దీర్గాలికంగా అనారోగ్యంతో ఉన్న చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని సంబంధిత డాక్టర్లకు, మార్గదర్శకులకు, సిబ్బందికి సూచించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, పోషకాహార పునరావాస కేంద్రం సిబ్బంది, అక్షయ పిల్లల ఆరోగ్యం పునరుజ్జీవం కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## మూలా రెడ్డి జీవితం బావి తరాలకు ఆదర్శం

### ఆంధ్రప్రదేశ్ శాసనసభాధిపతి అయ్యన్నపాత్రుడు



**అనపర్తి, 2 ఆగస్టు (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలంలో పందలపాక గ్రామంలో మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి వర్ధంతి వేడుకలలో భాగంగా మూలారెడ్డి విగ్రహాన్ని మూలారెడ్డి తనయుడు ప్రస్తుత అనపర్తి శాసనసభ సభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభాధిపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, దుర్గేష్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని విగ్రహ ఆవిష్కరించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లమిల్లి మూలారెడ్డి రాజకీయాలలో రారాజు అని అనపర్తి రాజకీయ చరిత్ర లో ఒక దిగ్గజం అని రాజకీయాలలో అజాత శత్రువు, శత్రువుని కూడా ఆదుకొనే మనస్తత్వం ఉన్న నాయకుడని ఆయన జీవితం ముందు తరాల రాజకీయ నాయకులకు ఆదర్శం అని బహుశా రాజకీయాలలో ఆయన ఎదుర్కొన్న వత్తిడి లు మరే నాయకుడు చూసి వుండరని యువకుడు గా ఉన్న రోజులలోనే రాష్ట్ర స్థాయి రాజకీయ దిగ్గజాలను ఢీ కొట్టి రాజకీయాలు చేసిన చరిత్ర ఆయనది ఉంది అని దివంగత ఎమ్మెల్యే స్వర్గీయ నల్లమిల్లి మూలా రెడ్డి ఒక లెజెండ్ అని కొనియాడారు. గ్రామ ప్రసిడెంట్ గా మొదలైన ఆయన రాజకీయం ఎమ్మెల్యే గా అనేక పర్యాయాలు ఎన్నికై ఆంధ్రప్రదేశ్ లోనే మాట ఇస్తే మడమ తిప్పని నాయకుడు గా పేరు తెచ్చుకొన్నారని తన 50 సంవత్సరాల రాజకీయ జీవితం లో ఆయన ఎన్నో ఎదురు దెబ్బలు తిన్నా తనను నమ్ముకొన్న కార్యకర్తలకు మాత్రం ఏ మాత్రం దెబ్బ తగలనివ్వలేదని ఆనాటి తరం, ఈనాటి తరం, రేపటి తరం కూడా తలచుకొనే ఏకైక నాయకుడు స్వర్గీయ నల్లమిల్లి మూలా రెడ్డి అని నియోజకవర్గం లో అనేక గ్రామాలలో విద్య,వైద్యం, రహదారులు, మంచి నీటి సదుపాయాలు వంటి ప్రజా అవసరం లు అన్నీ ఆయన హయంలో అభివృద్ధి చెందాయి అనడంలో సందేహం లేదని. ఎందరో కార్యకర్తలను నాయకులు గా తీర్చిదిద్దిన ఘనత ఆయనదని ఆయన తరువాత ఆయన తనయుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తన తండ్రిని చూస్తున్నామని అభినందించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మా ఉసురు తలిగే.. ఓటమి పాలైన బిఆర్ఎస్ ప్రభుత్వం

### మాజీ సర్పంచ్ ఐలయ్య యాదవ్



**సిద్దిపేట, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** గత బీఆరెస్ ప్రభుత్వం సర్పంచ్ లకు కళ్లెబొల్లి మాటలుచెప్పి అందలం ఎక్కించి మా సొంత నిధులతో అభివృద్ధి పనులు పూర్తి చేయించి అప్పులపాలు చేసి ఆత్మహత్యలకు దారితీసింది, ఇప్పుడేమో బకాయి పడిన సర్పంచ్ ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని బీఆరెస్ పార్టీ నాయకులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టడం సిగ్గుచేటని ఉమ్మడి కొండపాక మండల సర్పంచ్ లు లకుడారం ఐలయ్య, తిమ్మారెడ్డిపల్లి రవిలు అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని ఉమ్మడి కొండపాక మండల సర్పంచ్ లను ముందస్తుగా కుకునూర్ పల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ గత బీఆరెస్ ప్రభుత్వం సర్పంచ్ లకు, మాటలతో కోట్ల అభివృద్ధి పనులను అరచేతిలో చూపించి అప్పులపాలు అయ్యేలా చేసి ఉండకపోయుంటే ఈరోజు సర్పంచ్ లు ఆత్మహత్యలు చేసుకునేవారు కాదని మండిపడ్డారు. బీఆరెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సర్పంచ్ ల బాకాయి బిల్లులను వెంటనే చెల్లించి ఉంటే ఈ రోజు మా భార్యల పుస్తెలతాడులు గిరిపెట్టేవారిమికాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను చూసి ఓర్వలేక బీఆరెస్ పార్టీ నాయకులు మాట్లాడుతుంటే దయ్యాల వేదాలు వల్లించినట్టు ఉందని అన్నారు. బీఆరెస్ నాయకులు సర్పంచ్ లతో అసెంబ్లీ ముట్టడికి ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం నిష్పక్షపాతంగా కుకునూర్ పల్లి పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని అన్నారు. బీఆరెస్ పార్టీకి అధికారం చెయ్యిజారిన మమ్ములను జలగల్ల పట్టి వదలడం లేదంటున్నారూ సర్పంచ్ లు మా ఉసురు కెసిఆర్ కు, హరీష్ రావుకు,కేటీఆర్ కు, తప్పక తగులుతుందని అన్నారు.

## వర్గీకరణపై సుప్రీం తీర్పు స్వాగతనీయం

### సర్వోన్నత న్యాయస్థానం తీర్పును వెంటనే అమలు చేయాలి



**ఖమ్మం, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుని స్వాగతిస్తున్నామని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సూచించారు. నవంబర్ 29, 2014న ఎస్సీ వర్గీకరణ చేయాలని, నాడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి, ఎస్సీ వర్గీకరణ చేయాలని కేంద్రానికి పంపినట్లు నామ తెలిపారు. "అయితే ఆ తీర్మానం పైన కేంద్రం స్పందించలేదు," అని తెలిపారు. నాడు కెసిఆర్ ప్రధానమంత్రికి అనేక లేఖలు కూడా రాశారని నామ పేర్కొన్నారు. కాగా, 17వ లోక్ సభ లో తాను ఎంపీ గా ఉన్న సమయంలో విభజన హామీలు నెరవేర్చాలని, వెనుకబడిన కులాల జనగణన, బిసిలకు కేంద్రం తో మంత్రిత్వ శాఖ ఏర్పాటు, ఎస్సీ వర్గీకరణ, ఎస్టీ, మైనారిటీ రిజర్వేషన్స్ పెంపుదల కోసం పోరాటం చేశామన్నారు. వర్గీకరణ తో వారి జనాభా ప్రకారం చట్టబద్దమైన ప్రయోజనాలు అందేలా, వెనుక బాటుదనాన్ని దూరం చేసేందుకు దోహదపడుతుందన్నారు. అందులో భాగంగానే ఎస్సీ వర్గీకరణ అంశం పైన పలుమార్లు లోక్ సభలో మాట్లాడాన్నరు.చాలా ఏండ్లుగా పెండింగ్ లో ఎస్సీ వర్గీకరణ గురించి సభలో చర్చించాలి అని నాడు ఉభయ సభల్లో బిఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇస్తే తిరస్కరించారన్నారు. అందుకు నిరసనగా ఉభయ సభల్లో బిఆర్ఎస్ ఎంపీలు వాకౌట్ చేయడంతో పాటు "పార్లమెంట్ లో అంబేద్కర్ విగ్రహం దగ్గర మేము నిరసన వ్యక్తం చేశామని ఈ సందర్భంగా నామ గుర్తు చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ఎస్సీ వర్గీకరణపై సమాజంలో సమానత్వాన్ని తీసుకువస్తుందని, న్యాయం సాధ్యమవుతుందని ఆశిస్తున్నామని నామ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా సుప్రీం కోర్టు తీర్పు వెంటనే అమలు చేయాలని నామ డిమాండ్ చేశారు.

## ప్రభుత్వాలు ఉన్నత విద్యకు తోడ్పాటు ఇవ్వాలి

### విట్ 39 వ స్నాతకోత్సవంలో ఫౌండర్ జి.విశ్వనాథన్




తిరుపతి ఆగస్టు 2 (నిఘా న్యూస్) ప్రభుత్వాలు ఉన్నత విద్యకు తోడ్పాటు ఇవ్వాలినీ విద్యావంతులైన యువకులతో దేశం అనేక రంగాలలో అభివృద్ధి చెందుతుందని, విద్య లేనిదే దేశం ఎలా ముందుకెళ్తుందనీ కనుక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నత విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని విట్ 39 వ స్నాతకోత్సవంలో ఫౌండర్ జి.విశ్వనాథన్ అన్నారు. శుక్రవారం వేలూరు విత్ 39వ స్నాతకోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో గొప్ప మానవ వనరులు ఉన్నాయని, ఉన్నత విద్యతో మానవ వనరులు అభివృద్ధి చెందితే దేశం ప్రపంచంలో మంచి స్థానాన్ని సంపాదించడానికి వీలు కలుగుతుందని వేలూరు ఇన్స్ టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్) వ్యవస్థాపక ఛాన్సలర్ డాక్టర్ జి. విశ్వనాథన్ పేర్కొన్నారు. శుక్రవారం విట్ క్రీడా ప్రాంగణంలో 39వ స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ 2047కి భారత్ అడ్వాన్సుడ్ కంట్రీగా ప్రపంచంలో గుర్తింపు సాధిస్తుందన్నారనిదేశంలో ఉన్న విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించే వారికి తగిన సహకారం అందివ్వకుండా ఎలా అడ్వాన్సుడ్ కంట్రీగా మారుతుందన్నారు. 40 ఏళ్ల విట్ ప్రస్థానంలో వేలాదిమంది విద్యార్థులు ఉన్నత విద్యను చదివి ప్రపంచ దేశాల్లో రాణిస్తున్నారన్నారు. ఈ 39వ స్నాతకోత్సవం ద్వారా డిగ్రీలు పొందినవారు ఉద్యోగాలను సంపాదించి దేశం గర్వించదగ్గస్థాయికి వెళ్లడానికి తగిన ప్రక్షాళనలు చెయ్యాలని సూచించారు. దేశ జిడిపిలో ఉన్నత విద్య కోసం కేంద్ర ప్రభుత్వం తగినంత స్కాలర్షిప్ శాతాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విట్ లో ప్రపంచంలోనే 71 దేశాలకు చెందినవారు, మనదేశంలోని 34 రాష్ట్రాలకు చెందిన 45వేల మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారన్నారు. వీరందరికీ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో విద్యాబోధన జరుగుతోందని, వారి వ్యక్తిగత లక్ష్యానికి తగిన సహకారం విట్ అందిస్తోందన్నారుస్నాతకోత్సవానికి విశిష్ట అతిథిగా హాజరైన అసోచామ్ కర్ణాటక స్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్, టొయోటా ఇండస్ట్రీస్ ఇంజిన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ అడ్వైజర్ టి.ఆర్. పరశురామన్ మాట్లాడుతూ ప్రస్తుతం అభివృద్ధిలో ఉన్న 15 టెక్నాలజీలను విద్యార్థులు క్రమశిక్షణతో అందిపుచ్చుకుంటే బావి భారత ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. భారతదేశంలో మానవ వనరులు అధికంగా ఉన్నా స్కిల్ డెవలప్మెంట్ కొరత ఉందన్నారు. రాబోయే దశాబ్ద కాలంలో భారతదేశం మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో తప్పకుండా రానిస్తుందన్నారు. టీం వర్క్ ద్వారా విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలను తప్పక చేరుకుంటారన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన నేషనల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫోరం చైర్మన్ ప్రొఫెసర్ అనిల్ డి.సహస్రబుదే భారత దేశ పూర్వీకులు అందించిన విధానాలను నేడు అభివృద్ధి చెందిన దేశాలు అవలంబిస్తున్నాయన్నారు. ఉన్నత విద్యకు తగిన ప్రాధాన్యత లభించినప్పుడు దేశం పురోగాభివృద్ధి సాధిస్తుందన్నారు. 39వ స్నాతకోత్సవంలో విట్ లో బ్యాచలర్ డిగ్రీలు, మాస్టర్ డిగ్రీలు, పీజీ, రీసెర్చ్ స్కాలర్స్ కు అతిధుల చేత డాక్టరేట్ పట్టాలను అందించారు. ఈ స్నాతకోత్సవంలో విట్ ఉపాధ్యక్షులు శంకర్ విశ్వనాథన్, డాక్టర్ శేఖర్ విశ్వనాథన్, డాక్టర్ జి.వి. సెల్వం,వైస్ ఛాన్సలర్ డాక్టర్ వి.ఎస్. కంచన భాస్కరన్, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ పార్థసారథి మాలిక్, విట్ ప్రొఫెసర్లు, విద్యార్థులు తల్లితండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకు ఏటీఎంలా మారిన.. పాలకుర్తి రిజర్వాయర్

**బీజేపీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ రామ్మోహన్ రెడ్డి**

**పాలకుర్తి, ఆగస్టు2 (నిఘా న్యూస్):** పాలకుర్తి రిజర్వాయర్ రిటెండర్ వేసి 370 కోట్ల నుండి 470 కోట్ల వరకు చేశారని బిజెపి పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ లేక రామ్మోహన్ రెడ్డి అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ లేగ రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల నుండి పాలకుర్తి రిజర్వాయర్ పనులు పూర్తి కాకపోవడం ఎమ్మెల్యేల పనితీరు పై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే 30 కిలోమీటర్ల కాల్వ పనులు చేసారని చెప్పడం అవి ఎక్కడ చేసారో ప్రజలకు నిరూపణ చేయాలనీ అన్నారు. గెలిచి 100 రోజులు గడుస్తున్న ఎన్నికల వాగ్దానాలు ఒక్కటి కూడా పూర్తి చేయకపోవడం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి చెల్లుతుందని ఎద్దేవా చేశారు.పాలకుర్తి మండలంలో ఉన్న 50 పడగల ఆసుపత్రి 100పడకల ఆసుపత్రిగా మారుస్తామని,తొర్రూర్ మండలం లోని 30పడకల ఆసుపత్రి100 ఆసుపత్రిగా మారుస్తామని, పాలకుర్తి మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల,జూనియర్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో చెప్పి మాట తప్పారని అన్నారు. నిరుపేదలకు ఇల్లు ఇస్తామని ఇల్లు ఇవ్వకుండా ఇంట్లో ఉన్నవారిని వెళ్లగొడుతున్నారని.చెన్నూరు రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేస్తామని,కొడకండ్ల మండలంలో మినీ టెక్స్టైల్ పార్కు నిర్మిస్తామని ప్రగల్భాలు పలికారని ఈ సందర్భంగా తెలిపారు.చిత్తశుద్ధి ఉంటే వంద రోజుల్లో మీరు అన్న పనులన్నీ ఇప్పటికైనా పూర్తి చేయాలని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే మేము సహించేది లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా దొంగరి మహేందర్, జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్, పాలకుర్తి మండల అధ్యక్షుడు దుంపల సంపత్, కమ్మగాని శ్రీకాంత్, కొడకండ్ల మండల అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్, దేవరుప్పుల మండల అధ్యక్షులు కాసాని సత్తయ్య, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్ మారం రవి, వేల్పుల దేవరాజ్, కడుదుల నిరంజన్ ఉపాధ్యక్షులు కమ్మగాని నగేష్, ఈర్ల రాజు,మండల కార్యదర్శులు గుగ్గిళ్ల ముక్కదం, సురేష్, మండల ఎస్టి మోర్చా అధ్యక్షులు లకావత్ రవి, బీజేవైఎం నాయకులు బత్తోజ్ శ్రవణ్,సోషల్ మీడియా కన్వీనర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగను కలిసి అభినందనలు చెప్పారు. ఈ సందర్భంగా బీజేపీ, ఎంఆర్పిఎస్ నాయకులు కార్యకర్తలు సంతోషాలను పంచుకున్నారు.

– మల్కాజిగిరి, ఆగస్టు 2 (నిఘా న్యూస్):

# జిహెచ్ఎంసిపై... రేవంత్ రెడ్డి నియంతృత్వం

- జిహెచ్ఎంసిలో మాన్ హెూళ్లు, పూడికతీత చేతకాని ప్రభుత్వం
- శివారు ప్రాంతాల ఆదాయాన్ని కొల్లగొట్టే ప్రయత్నం
- పన్నులు పెంచి అదనపు భారం మోపడం తప్ప అభివృద్ధి ఉండదు
- ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా శివారు ప్రాంతాల విలీనం
- ప్రజా ప్రతినిధులు విశ్లేషకులతో చర్చలను ప్రారంభించాలి
- రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ఎస్ ప్రభాకర్



**హైదరాబాద్, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా.ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ మాట్లాడారు. ప్రజాభిప్రాయానికి భిన్నంగా, అధికారాన్ని కేంద్రీకృతం చేయాలనే యావతో కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తున్న స్థానిక సంస్థల విలీన ప్రక్రియను వ్యతిరేకిస్తున్నట్లు డా.ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ తెలిపారు. ఎక్స్ పర్ట్స్ సూచనలు తీసుకోకుండా, సంబంధిత ప్రజాప్రతినిధులతో చర్చించకుండా జీహెచ్ఎంసీ పరిధిని విస్తరించేలా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించడంపై ఆయన తప్పు బట్టారు. 15ఏళ్ల కిందట హైదరాబాద్ శివారులోని ఉప్పల్, కాప్రా, కుత్బుల్లాపూర్ లాంటి మున్సిపాలిటీలను విలీనం చేసినా.. ఇప్పటికీ ఆ ప్రాంతాలు రాష్ట్ర ప్రభుత్వం అసమర్థ పాలనతో అభివృద్ధి కుంటుపడిందని మండిపడ్డారు. మరోవైపు హైదరాబాద్ మహానగరం మ్యాన్ హెూల్ మరణాలకు, కుంగిన నాలాలకు, కూలుతున్న భవనాలకు, కాలుతున్న భవనాలకు, ట్రాఫిక్ జాంలకు, కాలుష్య కోరలకు కేరాఫ్‌గా మిగిలిందన్నారు. రాష్ట్రంలోని గత ప్రభుత్వాలతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు. నిజాం కాలంనాటి భూగర్భ డ్రైనేజీని ఆధునీకరించకపోవడం, చెరువుల పూడిక తీయకుండా, సుందరీకరణ జరపకుండా నిర్లక్ష్యం చేశాయని ఫైరయ్యారు. కేవలం ఆదాయాన్ని కొల్లగొట్టాలనే దురుద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ శివారులోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలను విలీనం చేయాలనే ఆలోచన చేస్తోందని ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు. స్థానిక సంస్థల విలీనానికి ముందు స్థానిక ప్రజల నుంచి ప్రజాభిప్రాయం తీసుకోవాలని,సంబంధిత ప్రజాప్రతినిధులతో చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా సంబంధిత పార్లమెంటు సభ్యులు, స్థానిక పురపాలక సంఘాల చైర్మన్లు, కౌన్సిలర్లతో, కార్పొరేషన్ల మేయర్లు, కార్పొరేటర్లతో విస్తృత స్థాయి చర్చలు జరిపిన తర్వాతే అడుగు ముందుకు వేయాలని హెచ్చరించారు. లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా, పౌరుల నిర్ణయాలకు అనుగుణంగా భారతీయ జనతా పార్టీ తగిన కార్యాచరణతో ముందుకెళ్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ, ఉమారాణి, జగన్ మోహన్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ పునః నిర్మాణం





**ప్రజా ప్రతినిధులు అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష**

**చంద్రగిరి, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ పునః నిర్మాణ ఆలయ శిఖర ప్రతిష్ట, శతం చండి సహిత, సహస్ర కలస కుంబాభిషేక మహెూత్సవంను అమ్మవారి మహిమను చాటే విధంగా ఘనంగా నిర్వహిద్దామని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ఈనెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు అమ్మవారి పునః నూతన ఆలయ శిఖర ప్రతిష్ట, కుంబాభిషేకం జరగనున్న నేపథ్యంలో శుక్రవారం అమ్మవారి ఆలయ ఆవరణలో ఎమ్మెల్యే ఆలయ నూతన కమిటీ సభ్యులు, ఆలయ మాజీ కమిటీ సభ్యులతో అన్ని శాఖల అధికారులు,స్థానిక నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుంభాభిషేక మహెూత్సవ సమయంలో చేపట్టవలసిన వివిధ పనులను ఏకరువు పెడుతూ దిశా నిర్దేశం చేశారు. అమ్మవారి మహా కుంభాభిషేకానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని దానికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పార్టీలకతీతంగా అమ్మవారి కార్యక్రమాన్ని చేపడతామన్నారు. అమ్మవారి ఆలయ నిర్మాణం కోసం పెద్ద ఎత్తున ఎంతోమంది విరాళాలు అందించారని వారందరికీ కూడా ఆహ్వానాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. అమ్మవారి ఆలయావరణలో జరిగే మహా చండీ హెూమానికి భక్తులు కంకణ ధారులై పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రగిరి పంచాయతీ వారు చక్కటి పారిశుద్ధ్యానికి, విద్యుత్ శాఖ అందమైన విద్యుత్ దీపాలంకరణకు, రెవిన్యూ వారు చక్కటి క్యూ లైన్ ల ఏర్పాటుకు, పోలీస్ శాఖ వారు శాంతి భద్రతల పరిరక్షణకు, మండల పరిషత్ వారు తాగునీటి సౌకర్యం కల్పనకు కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరూ తమ సొంత ఇంటి కారణంగా అమ్మవారి మహా కుంభాభిషేకాన్ని భావించి ఘనంగా నిర్వహించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి, ఆలయ పూజారి, నూతన కమిటీ సభ్యులు మాజీ కమిటీ సభ్యులు, మండల నాయకులు, నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అప్పులు చేసి అభివృద్ధి చేశాం

**బిల్లులు అడిగితే అరెస్టుల బహుమానమా..?**

**బిల్లుల కోసం మాజీ సర్పంచుల ఆందోళన**



**మనోహరాబాద్, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** రాష్ట్ర సర్పంచుల సంఘం కమిటీ పిలుపు మేరకు హైదరాబాద్ సచివాలయం వద్ద ధర్నాకు వెళ్లే క్రమంలో మనోహరబాద్ పోలీసులు మమ్మల్ని ముందుగా అరెస్టు బాధాకరం. ముఖ్యంగా గత 2019–24 వరకు గ్రామ సర్పంచులు గ్రామాల అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని మా సొంత నిధులను ఖర్చు చేసి సిసి. రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని దిగ్విజయంగా చేపట్టి గ్రామాలను అభివృద్ధి చేశాం అయితే నాటి నేటి ప్రభుత్వాలు మేము అభివృద్ధి కోసం ఖర్చు చేసిన నిధులను ఇవ్వక పోవడంతో దీనిపై రాష్ట్ర సర్పంచుల కమిటీ పిలుపు మేరకు హైదరాబాద్ ధర్నాకు వెళ్ళుతుండగా పోలీసులు మమ్ములను అరెస్టు చేయడం సరైనది కాదని ఏదేమైనప్పటికీ ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ మేము ఖర్చు చేసిన నిధులను మాకు వచ్చేట్టు చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నత్తి మల్లేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంజ బిక్షపతి, భాషపోయిన ప్రభావతి నర్సింలు మాధవరెడ్డి, పూల అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## కనిమెట్ట పోస్టాఫీసులో డిఫాజిట్ సొమ్ము మాయం






**శ్రీకాకుళం, ఆగస్టు2 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలం కనిమెట్ట పోస్టు కార్యాలయంలో అకౌంట్లులో డిఫాజిట్ సొమ్ము మాయమైనట్లు తెలిసింది.గత రెండు రోజులుగా పోస్టాఫీసు మూసివేసి ఉండడంతో డిఫాజిట్ చేసిన లబ్ధిదారులు ఆందోళనకు గురి అయ్యారు.పొదుపు, ఆర్డీ ఖాతాల నుండి కొంత మొత్తం పోస్టు మాస్టర్ చేతివాటం వలన మాయమైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోస్టల్ శాఖ అధికారులు గ్రామ పెద్దలు, వీఆర్వో సమక్షంలో పోస్టు ఆఫీసు తాళాలు తీసి విచారణ చేపట్టారు. అధికారులు పోస్టల్ పొదుపు ఖాతాలు, ఆర్డీ పుస్తకాలు లబ్దిదారుల సమక్షంలో విచారణ చేయగా కొంత మొత్తం అక్రమ లావాదేవీలు జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు తెలుస్తుంది. ఈ వ్యవహారంలో పూర్తి స్థాయి విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. బారీ మొత్తంలో అవతవకలు జరిగినట్లు నిర్ధారణ అయినట్లు వినికిడి. ఉన్నతాధికారుల తనిఖీలలో బయటపడుతున్న బ్రాంచ్ పోస్టుమాష్టారు చేతివాటం. రెండు రోజులుగా బ్రాంచ్ ఆఫీసుకి పోస్టమాష్టారు రాక పోవడంతో అనుమానంతో గ్రామస్థులు ఉన్నతాధికారులకు చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా అకౌంటుదార్లకు ఎటువంటి నష్టం కలగకుండా చూస్తామని హామి ఇచ్చారు.

## మా ఉసురు తలిగే... ఓటమి పాలైన బిఆర్ఎస్ ప్రభుత్వం

**మాజీ సర్పంచ్ ఐలయ్య యాదవ్**

**సిద్దిపేట, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** గత బీఆరెస్ ప్రభుత్వం సర్పంచ్ లకు కల్లబొల్లి మాటలుచెప్పి అందలం ఎక్కించి మా సొంత నిధులతో అభివృద్ధి పనులు పూర్తి చేయించి అప్పులపాలు చేసి ఆత్మహత్యలకు దారితీసింది, ఇప్పుడేమో బకాయి పడిన సర్పంచ్ ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని బీఆరెస్ పార్టీ నాయకులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టడం సిగ్గుచేటని ఉమ్మడి కొండపాక మండల సర్పంచ్ లు లకుడారం ఐలయ్య, తిమ్మారెడ్డిపల్లి రవిలు అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని ఉమ్మడి కొండపాక మండల సర్పంచ్ లను ముందస్తుగా కుకునూర్ పల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ గత బీఆరెస్ ప్రభుత్వం సర్పంచ్ లకు,



మాటలతో కోట్ల అభివృద్ధి పనులను అరచేతిలో చూపించి అప్పులపాలు అయ్యేలా చేసి ఉండకపోయుంటే ఈరోజు సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకునేవారు కాదని మండిపడ్డారు. బీఆరెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సర్పంచ్ ల బాకాయి బిల్లులను వెంటనే చెల్లించి ఉంటే ఈ రోజు మా భార్యల పుస్తెలతాడులు గిరిపెట్టే వారిమికాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను చూసి ఓర్వలేక బీఆరెస్ పార్టీ నాయకులు మాట్లాడుతుంటే దయ్యాల వేదాలు వల్లించినట్టు ఉందని అన్నారు. బీఆరెస్ నాయకులు సర్పంచ్ లతో అసెంబ్లీ ముట్టడికి ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం నిష్పక్షపాతంగా కుకునూర్ పల్లి పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని అన్నారు. బీఆరెస్ పార్టీకి అధికారం చెయ్యిజారిన మమ్ములను జలగళ్ల పట్టి వదలడం లేదంటున్నారూ సర్పంచ్ లు మా ఉసురు కెసిఆర్ కు, హరీష్ రావుకు,కేటీఆర్ కు, తప్పక తగులుతుందని అన్నారు.

## ప్రపంచపు సరిహద్దులను... చెరిపేసిన సమాచార విప్లవం






- మానవ విలువలతో కూడిన విద్య సమాజ ఉన్నతికి తోడ్పడుతుంది
- మహేంద్ర యూనివర్సిటీ స్నాతకోత్సవంలో మంత్రి దామోదర రాజా నర్సింహ

**మేడ్చల్, ఆగస్టు 2 (నిఘా న్యూస్):** మేడ్చల్ బహదూర్ పుర లోని మహేంద్రా యూనివర్సిటీ మూడవ వార్షిక స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ హాజరై ప్రసంగించారు. మానవ విలువలతో కూడిన విద్య సమాజంలో వ్యక్తి ఉన్నతికి తోడ్పడుతుందని అన్నారు. 2014లో మహీంద్రా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రారంభమైనప్పటి నుండి దక్షిణ భారతదేశంలో ఒక ప్రధాన క్యాంపస్‌గా స్థిరపడిన విశ్వవిద్యాలయంలో ప్రసంగించడం తనకు గొప్ప అవకాశంగా భావిస్తున్నానని ఆయన ప్రకటించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ రోజు మీ అందరికి సంతోషకరమైన రోజు మీరు సాధించిన ఈ విజ్ఞానము, నైపుణ్యాలతో సాధించిన డిగ్రీ రేపటి భవిష్యత్తుకు పునాదని అన్నారు. 21వ శతాబ్దంలో ప్రపంచం చాలా వేగంగా మారుతున్న సందర్భంగా అవకాశాలను అందిపుచ్చుకోవడంలో అనేక సవాళ్ళను ఎదురుకోవలసి వస్తుందని దానికి తగ్గ నైపుణ్యం, సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి అని మంత్రి రాజా నర్సింహ చూచనలు చేశారు. గత కొన్ని దశాబ్దాలుగా, పారిశ్రామిక యుగం సమాచార యుగానికి దారితీసింది. ఆ మార్పు ప్రపంచాన్ని అన్ని రకాల సరిహద్దుల్ని అనుసంధానించింది. విజ్ఞానం, సమాచారం అనేది జాతీయ సరిహద్దులను దాటి అంతర్జాతీయ సరిహద్దులకు చేరుతుందని, అరి చేతుల్లోనే ప్రపంచ స్థితిగతులను వ్యాపార లావాదేవీలను, ప్రపంచ నలుమూలల సమాచారం అంతర్జాలం వలన వీక్షించగలుగుతున్నామని ఆరోగ్య మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమస్య ఏమిటంటే, మన మేధో వనరులు ఈ సమాచార విస్ఫోటనానికి అనుగుణంగా లేవు కావున దానిని ఎదురుకోవడానికి తగిన మేధో మథనం జరగాలి, డేటా సైన్స్ పరిశోధన సాధనంగా కీలక పాత్ర పోషిస్తోంది. ఉదాహరణకు, ఖగోళ శాస్త్రంలో, ఇది కొత్త నక్షత్రాలు, గెలాక్సీలను గుర్తించడంలో సహాయ పడుతుంది. అన్ని రంగాలలో సైన్స్ ద్వారా విప్లవాత్మకమైన మార్పులకు అనుగుణంగా విశ్లేషణాత్మక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని వేగంగా మారుతున్న ప్రపంచానికి అనువైన అతి చురుకైన జీవన విలువల గురించి దృష్టిలో పెట్టుకోవాలన్నారు. గ్రాడ్యుయేట్లందరూ అత్యంత ఉత్తేజకరమైన ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నారు. ప్రపంచంతో పోటీ పడడానికి మీరు భయపడాల్సిన అవసరం లేదు. మీ శక్తి సామర్థ్యము నైపుణ్యము ఇందుకు ఉపయోగపడతాయని గుర్తుంచుకోవాలి. మార్టిన్ లూథర్ కింగ్ ప్రకారం, మీరు ఎగరలేకపోతే పరుగెత్తండి, మీరు పరుగెత్తలేకపోతే నడవండి, మీరు నడవలేకపోతే పాకండి, కానీ ఎటువంటి పరిస్థితుల్లో ఐన మీ ప్రయత్నాలు ఆపకుండా ముందుకు సాగండి అని విద్యార్థులకు అవగాహనా కలిగించారు, మానవ విలువలతో కూడిన విద్య ఆవశ్యకతను తెలియజేసారు. గ్రాడ్యుయేట్ చేసిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ కళలను నెరవేర్చుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వ్యవస్థాపకుడు ఆనంద్ మహేంద్ర, గెస్ట్ అఫ్ హానర్ గా శోభన కామినేని, యూనివర్సిటీ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్ పై పెట్రోల్ దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

**పెట్రోల్ దాడికి ఆస్తితకాదాలే కారణం : పోలీస్ ఇన్స్పెక్టర్ మధు**




**మధిర, ఆగస్టు 2(నిఘా న్యూస్):** అంగన్వాడి టీచర్ పై పెట్రోల్ దాడి చేసిన నిందితుడు గుర్రం సాయికుమార్ ని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.మండల పరిధి దెందుకూరు గ్రామానికి చెందిన గుర్రం అరుణ కుమారిపై జులై 30న గుర్రం సాయికుమార్ పెట్రోల్ పోసి నిప్పంటించిన కేసులో శుక్రవారం గుర్రం సాయికుమార్ ని పోలీసులు అరెస్టుచేసి మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ మేరకు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు, రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవితో కలిసి మీడియాకి వివరాలను వెల్లడించారు. దెందుకూరు గ్రామంలో అంగన్వాడీ టీచర్ గా అదే గ్రామానికి చెందిన గుర్రం అరుణ కుమారి విధులు నిర్వహిస్తున్నారు. విధుల్లో ఉండగా అరుణ కుమారి వాళ్ళ మరిది గుర్రం రాంబాబు కుమారుడు గుర్రం సాయికుమార్ మధిరలో కొనుగోలు చేసిన పెట్రోల్ ని ప్లాస్టిక్ కవర్లలో ప్యాకెట్లుగా కట్టి గుర్రం వెంకట్రావు అరుణ కుమారి తనకి తన తాతయ్య గుర్రం ప్రకాష్ రావు వద్ద నుండి రావలసిన రెండు ఎకరాల భూమిని తన పేరు మీద రిజిస్ట్రేషన్ చెయ్యకుండా అడ్డుపడుతున్నారని భావించి సాయికుమార్ కి పెద్దమ్మ పెదనాన్న అయిన గుర్రం వెంకట్రావు అరుణ కుమారిపై దాడి చేయాలని వెళ్లి అక్కడ అరుణకుమారి మాత్రమే ఉండడంతో తనపై పెట్రోల్ ప్యాకెట్ విసిరాడు అరుణ కుమారి ఏంటి విసురుతున్నావు అంటుండగానే మరో ప్యాకెట్ విసిరి నిప్పు అంటించానని నిందితుడు సాయికుమార్ ఒప్పుకున్నట్లు సీఐ మధు తెలిపారు. గత కొంతకాలంగా గుర్రం ప్రకాష్ రావు కుటుంబానికి సంబంధించి అన్నదమ్ముల మధ్య ఆస్తి తగాదాలు ఉన్నాయని పోలీస్ ఎంక్వయిరీలు తేలిందన్నారు. గుర్రం ప్రకాశరావు చిన్న కుమారుడు రాంబాబుకి పొలం ఇవ్వకపోవడంతో ఆయన కుమారుడు గుర్రం సాయికుమార్, అరుణ కుమారిపై పెట్రోల్ దాడి చేసినట్లు పోలీస్ ఎంక్వయిరీలు తేలిందన్నారు. గుర్రం సాయికుమార్ పై హత్య ప్రయత్నం 307సెక్షన్ కింద కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్టు తెలిపారు. అలాగే పెట్రోల్ దాడిలో గాయాలైన అరుణ్ కుమారి ఆరోగ్యం నిలకడగా ఉందని సీఐ మధు తెలిపారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com